# గోదావరి వరదల్లో ప్రాణహాని లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్

16లో...




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 12, జులై 2023

16 పేజీలు




విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన ఉపాధ్యాయులు వాట్సాప్ గ్రూపుల్లో వీడియో వైరల్

# ఇది.. చెత్త సర్కార్



2లో..

చంద్రుగొండ, జూలై 11 - ప్రభాతవార్త: విద్యార్థులతో మన సర్కార్ చెత్త సర్కార్ అని ప్రతిజ్ఞ చేసిన వీడియో మంగళవారం మండలంలో వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అయిన ఘటన చోటు చేసుకుంది. చంద్రుగొండ మండలం వెంకట్యాతండా పంచాయతీ కరిశెల బోడు గ్రామంలో గిరిజన పాఠశాలలో మంగళవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి వరద నీరు చేరింది. పంతుళ్లు వచ్చే సరికి పాఠశాల ఆవరణంతో పాటు తరగతి గదుల్లో వరద నీరు చేరింది. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామంలో కొందరికి తెలపడంతో తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని చూడగా గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తీరుని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.



2లో..

ప్రజల అస్థిత్వానికి, ఆచార వ్యవహారాలకు..

# బీజేపీ గొడ్డలిపెట్టు

-రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
దేశ ప్రజల అస్థిత్వానికి వారి తరతరాల సాంప్రదాయ సాంస్కృతిక ఆచార వ్యవహారాలకు బీజేపీ గొడ్డలిపెట్టుగా మారిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన భారత ప్రజల ఐక్యతను చీల్చేందుకు కేంద్ర ప్రభుత్వ తీసుకునే నిర్ణయాలను తిరస్కరిస్తామని, అందులో భాగంగానే ఉమ్మడి పౌర స్మృతి(యుసిసి) బిల్లును వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ విషయమై బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఇప్పటికే స్పష్టమైన ప్రకటన చేశారని చెప్పారు. మంగళవారం ఖమ్మం వీడీఓస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లాడారు.



వర్షం వల్ల 48 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి

# అంతరాయం

లక్షా 85 వేల క్యూబిక్ మీటర్ల ఓబీకి ఆటంకం

సత్తుపల్లి, జూలై 11, ప్రభాతవార్త:
అకాల వర్షం ప్రభావంగా సత్తుపల్లి జలగం వెంగళరావు ఉపరితల గని, కిష్టారం ఉపరితల గనుల నుండి రోజు ఉత్పత్తి అవుతున్న 48 వేల టన్నుల బొగ్గుకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే పై రెండు బొగ్గు గనులలో ఓవర్ బర్డెన్ 1 లక్షా 85 వేల క్యూబిక్ మీటర్ల మట్టి సైతం తీయకుండా నిలిచిపోయింది. అధికారుల లెక్కల ప్రకారం సోమ వారం రాత్రి నుండి బుధవారం రాత్రి వరకు కురిసిన వర్షం 34. మి.మీ టర్లగా నమోదైంది. ఈ వర్షం వల్ల ఓపెన్ కాస్టు గనులలో వరద నీరు చేరడంతో బొగ్గు వెలికి 2లో..








2లో..

‘పాతగొమ్మూరు’..

# ఇసుక కథ ఏమైంది...?

- తీరుమారని బంకు రామారావు
- కందకాలు మూసివేసి దర్జాగా ఇసుక రవాణా
- గోదావరిని గోస పెడుతున్న గొమ్మూరు రీచ్
- యథేచ్ఛగా సాగుతున్న అక్రమ రవాణా
- ఇసుక మాఫియాతో మైనింగ్ అధికారుల కుమ్మక్కు?
- భూగర్భంలోకి దించుతున్న భారీ యంత్రాలు

భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాతవార్త:
గోదావరి తల్లిని ఇసుకాసరులు అరిగోస పెడుతున్నారు... నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలతో గోదావరి గర్భంలో గునపాలు దించుతున్నారు... పవిత్ర గోదావరి ని నమ్ముకొని ఉన్న గిరిజనుల పేరుతో



16లో..

అన్ని ఏరియాల పర్సనల్ అధికారులతో జీఎం పర్సనల్ సమీక్ష




# ఇది చెత్త సర్కార్

(మొదటి పేజీ తరువాయి..)

అంతటితో ఆగకుండా ప్రతీరోజు విద్యార్థులకు ఉదయం ప్రార్థన గీతంతో పాటు వివిధ సూక్తులు నేర్పిస్తుంటారు. అదే తరహాలో ఉపాధ్యాయుల సాక్షిగా విద్యార్థులతో ప్రార్థన గీతం మాదిరిగా చేతులు చాపి మన ఊరు మన బడి మన సర్కార్ లంగా సర్కార్ మన ప్రభుత్వం చెత్త ప్రభుత్వం అంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి తీసిన వీడియో వాట్సాప్ గ్రూపుల్లో ఫార్వర్డ్ చేయడంతో మండలంలో అధికర పార్టీ నాయకులు అవాక్కైయ్యారు. పోస్టు పెట్టిన వారిపై అదే విధంగా ప్రతిజ్ఞ చేయించిన వ్యక్తిపై వారికి సహకరించిన సార్లపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగ అదికారి పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను మన ఊరు మనబడి అనే నినాదంతో పాటశాలను తీరినచదిద్దుతుంటే ఎక్కడో ఒక చోట పాఠశాలలో నీరు చేరినవి అంటే పంచాయతీ పాలకవర్గం చూసుకోవాల్సిన పనిని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. దానికి వత్తాసుగా కొందరు పంతులు సహకరిస్తున్నారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఈవోకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఇదే విషయంపై ఎంఈవో సత్యనారాయణను వివరణ కోరగా... కరిసెలబోడు నరగామంలో ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ప్రభుత్వంపై అసభ్య పదజాలాలతో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేసిన వీడియో వాట్సాప్ గ్రూపులో పెట్టిన మాట వాస్తవమే అన్నారు. ఈ విషయంపై అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు ప్రభుత్వంపై అసభ్యకర పదజాలాలతో వీడియో తీసి గ్రూపులో పెట్టిన వారిపై, వారికి సహకరించిన పంతుళ్లపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. గ్రూపుల్లో పోస్టు పెట్టిన ఆధారంగా నివేదిక తయారు చేసి ఐటీడీఏ పీవోకు నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు.

# 'పాతగొమ్మూరు' ఇసుక కథ ఏమైంది...??

(మొదటి పేజీ తరువాయి..)



దగ్గరుండి ట్రెంచ్ కొట్టిస్తున్న దృశ్యం(ఫైల్ )



దళారులు కోట్లు దండుకుంటున్నారు. యదేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు. ఇదే అదునుగా భావించిన బంకు రామారావు తన తీరు మార్చుకోకుండా మరింత జోరుగా ఇసుక తోడేస్తున్నాడు... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం నాగినేని ప్రోలు గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న పాత గొమ్మురు ఇసుకర్యాంపులో ఇసుక కుబేరుడు ఈ నయాదందాకు తెరలేపారు. ఇసుక ర్యాంపులో అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా రవాణా చేస్తున్నాడు. సాయంత్రం 6 గంటల నుంచి తెల్లవారు జామున 6 గంటల వరకు సుమారు 12 గంటల సమయంలో రాత్రంతా జీరోదందాకు పాల్పడుతున్నారు. అసలు రాత్రేంటి పగలేంటి మొత్తం జీరో దందానే... ఎలాంటి రిసీప్ట్‌లు లేకుండానే ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులు మాత్రం ఏం చేయలేక పోతున్నారు. ఇష్టారాజ్యంగా ఇసుకను తోడుతూ కోట్లు సంపాదిస్తున్నారు. ఇసుక తవ్వకాలను అరికట్టాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. అడ్డుకోవాల్సిన వారే సహకరిస్తుండటంతో మాఫియా మరింతగా చెలరేగిపోతోంది. గోదావరి పరివాహక ప్రాంతంలో దొరికే నాణ్యమైన ఇసుకను ఉభయ జిల్లాలతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాలను కూడా దాటవేస్తూ డబ్బులు ఆర్జించుకొని తమ జేబులు నింపుకుంటున్నారు. ఇసుకను ఇష్టానుసారంగా తవ్వడం వల్ల భూగర్భజలాలు అడుగంటుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారులు గతంలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఉండేందుకు, వాటిని అరికట్టేందుకు అధికారులు ట్రెంచ్ కొట్టించారు. అయితే ఇసుక రవాణా దారులు కందకాలు మూసివేసి ఏకంగా జేసీబీలు, భారీ యంత్రాలను పంపించి గోదావరి తల్లి గర్భాన్ని తోడేస్తున్నారు.

**– పాత గొమ్మూరులో గోదావరి విలవిల**

బూర్గంపాడు మండలంలోని గొమ్మూరు ఇసుక ర్యాంపులో లక్ష క్యూబిక్‌లు గవర్నమెంట్ ప్రతిపాదించిన సొసైటీ తరపున బెడ్‌ను ఒక ప్రబుద్దుడైన కాంట్రాక్టర్‌కు అప్పజేప్తే లక్ష్యాన్ని మించి మూడు నాలుగు లక్షల వరకు క్యూబిక్ ఇసుకను తోడేసి అమ్మేస్తూ కోట్లు గడిస్తున్న ప్రబుద్దుడు బంకు రామారావు దర్శకత్వంలో గోదావరి విలవిలాడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం10 టైర్ల లారీకి 12 క్యూబిక్ మీటర్ల ఇసుక (22 టన్నులు), 12 టైర్ల లారీకి 16 క్యూబిక్ మీటర్ల (26 టన్నులు) వరకే పాసింగ్ అనుమతులు ఉన్నాయి. కానీ 12 టైర్ల లారీకి 38 టన్నుల వరకు లోడ్ చేసుకుంటూ లారీలు రోడ్లు ఎక్కుతున్నాయి. అంటే ప్రభుత్వానికి లారీ యజమాని సుమారుగా 26 టన్నులకు గాను 13 వేల ఆరు వందల రూపాయలు చెల్లిస్తుంటే గుత్తేదారులకు మాత్రం 12 టన్నులకు అధనంగా 22 వేలు చెల్లిస్తుండటంతో ప్రభుత్వానికి ఎంత నష్టం వాటిల్లుతుందో గమనించవచ్చు. ఇదంతా అధికారుల కనుసైగలోనే జరుగుతున్నప్పటికీ గుత్తేదారులు ఇస్తున్న మామూళ్ల మూటలకు అవినీతితో జోగుతున్న సిబ్బంది ఈ దందాలో పాలు పంచుకుంటున్నట్లు వీరిపై ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు తనిఖీ చేసేనత ఎన్నో విషయాలు వెలుగులోకి వస్తాయి.

**– అధికారుల ఆదేశాలు బేఖాతరు చేస్తూ ఇసుక డంపింగ్‌చేస్తున్న ర్యాంపు యాజమాన్యం**

బూర్గంపాడు మండలంలోని పాతగొమ్మూరు ఇసుక ర్యాంపు పర్మీషన్లు అయిపోవడంతో గొమ్మూరు ఇసుక ర్యాంపులో గత నెలలో సంబంధిత అధికారులు దగ్గరుండి ట్రెంచ్ (గొయ్యి) కొట్టించారు. వారి ఆదేశాలు సైతం బేఖాతరు చేస్తూ ర్యాంపు యాజమాన్యం ఆ గొయ్యిని పూడ్చి దర్జాగా దాదాపు 10 టిప్పర్ లారీలతో ఇసుక అక్రమ రవాణా చేస్తూ సమీపంలో డంప్‌లో స్టాక్ కొడుతున్న ర్యాంపు యాజమాన్యం. ఇట్టి విషయంపై జిల్లా మైనింగ్, టీఎస్ఎండీసీ అధికార యంత్రాంగం అప్రమత్తమై చర్యలు చేపట్టి ఇట్టి అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టి మరలా ఈ ర్యాంపుకు ట్రెంచ్ కొట్టి జీరో ఇసుక దందాకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**– జీరో ఇసుక లారీల లోడింగ్‌తో గందరగోళం**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని పాత గొమ్మూరు ఇసుక ర్యాంపులో గందరగోళం ఆన్‌లైన్‌లో పది లారీలు వేస్తే జీరో ఇసుక లారీలు 30 నుంచి 50 మధ్యలో వస్తున్నాయి. జీరో ఇసుక లారీలకు పట్టా కట్టకుండా కేవలం ఆన్‌లైన్ లారీలకు మాత్రమే పట్టా కట్టిస్తున్నారు. జీరో ఇసుక లారీల వల్ల కనీస కూలీ గిట్టుబాటు కావడం లేదు అని అక్కడి కూలీలు వాపోతున్నారు. కనీస కూలి కూడా రాకపోవడంతో ఈ రోజు కొంత సమయం లారీలు లోడింగ్ ఆపి వేసిన కూలీలు, హెవీ హైట్ లోడ్‌లు లోడింగ్‌చేసి గందరగోళంగా లారీలు జీరోలుగా చెలామణి అయి కురుస్తోంది. జిల్లా అధికార యంత్రాంగం ఈ విషయంపై దృష్టి సారించి చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే జీరో ఇసుక లారీల దందాని అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**– ఇసుక మాఫియాతో మైనింగ్ అధికారుల కుమ్మక్కు.?**

ప్రస్తుతం జరుగుతున్న తీరును చూస్తుంటే ఇసుక మాఫియాతో మైనింగ్ అధికారులతో కుమ్మక్కైనట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే సదరు ర్యాంపు యజమాని బంకు రామారావుపై చర్యలు తీసుకోవాలని, యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నాడని స్థానికులు అందరూ గతంలో చాలా మంది ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై కలెక్టరేట్ నుంచి విచారణకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. విచారణ చేపట్టిన అధికారులందరూ కలెక్టర్‌ను కలవాలని సదరు వ్యక్తికి చెప్పినా కానీ ఇప్పటి వరకు కలెక్టర్‌ను కలవకుండా తప్పించుకుంటున్నాడు. ప్రతీసారి ఏదోఒక అనారోగ్య సమస్య ఉందని చెప్తూ తప్పించుకుంటున్నాడు. అనారోగ్యంతో ఉండే వ్యక్తి ఇసుక ర్యాంపు వద్ద లోడింగ్‌లు ఎలా చేయిస్తున్నాడంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే మైనింగ్ అధికారులు మాత్రం సదరు వ్యక్తిని కలెక్టర్‌ను కలవాలని చెప్పినా వినిపించుకోవడం లేదని, ఏదో ఒక కారణం సాకుగా చూపిస్తూ దాటవేస్తున్నాడని, అతనికి అనారోగ్య సమస్య ఉందని అధికారులే వెనకేసుకురావడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

**– చర్యలు తీసుకుంటాం : టీఎస్ఎండీసీ పీవో ఎల్లయ్య**

పాతగొమ్మూరు ఇసుక ర్యాంపుపై విచారణ చేస్తాం. లోకల్‌గా ట్రాక్టర్ వాళ్లు అన్‌లోడ్ చేస్తున్నట్లు తెలిసింది. వేరు వేరు ప్లేస్‌ల నుంచి ట్రాక్టర్లను పెడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. అయితే ట్రెంచ్ కొట్టించినా లారీలు ఎలా వెళ్తాయి. ఒకవేళ లారీల ద్వారానే ఇసుక రవాణా చేస్తున్నట్లు నిర్ధారణ అయితే చర్యలు ఖచ్చితంగా తీసుకుంటాం.



# వర్షం వల్ల 48 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

(మొదటి పేజీ తరువాయి..)

తీయడానికి తీవ్ర అంతరాయం ఏర్పడిందని అధికా రులు పేర్కొంటున్నారు. ప్రతి రోజు జేవీఆర్ ఓసీలో 40 వేల టన్నులు బొగ్గ వెలికి తీస్తున్నారు. అలాగే ఓబి లక్షా 40 వేలు క్యూబిక్ మీటర్ల మట్టిని వెలికి తీస్తున్నారు. దీంతో పాటు కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో రోజుకు 8 వేల టన్నుల బొగ్గను ఉత్పత్తి చేస్తుండగా, ఓబీ రోజుకు 45 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని వెలికితీస్తున్నారు. ఈ వర్షం ప్రభావం మూ లంగా పై రెండు ఓసీలలో ఉత్పత్తికి ఓబీ మట్టి వెలకి తీయడానికి తీవ్ర అంతరాయం కలిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఓసీలలో చేరిన వర్షపు నీరును పైప్‌ల ద్వారా వెలికి తీసే పనిలో నిమగ్నమయ్యారు.

## జాకారం మినీ గురుకులంలో తనిఖీ చేసిన పీఓ

### మెనూ ప్రకారం భోజనం పెట్టాలి
### డార్మిటరీ, తరగతి గదుల్లో ఫ్యాన్లు పెట్టాలి

**ములుగు, జూలై 11, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని జాకారం మినీ గురుకులంను ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. త్రాగునీటి వనరుల లభ్యతపై హెడ్ మాష్టర్‌తో ఆరా తీయగా, త్రాగునీటి అవసరాల కోసం ఆర్ఓ వాటర్ ప్లాంట్ అందుబాటులో ఉందని, బోర్ వెల్ నీటిని సాధారణ అవసరాలకు ఉపయోగిస్తున్నామని హెచ్.ఎం తెలిపారు. తనిఖీ సమయంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తూ, విద్యారులతో సంభాషించి, ఆహార రుచిపై తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఆయన వార్డెన్ కు సూచించారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిష్టర్‌ను పరిశీలించి, విద్యార్థుల రోజువారీ కార్యకలాపాలు, షెడ్యూల్ ప్రకారం ప్రారంభమయ్యే సిలబస్, విద్యార్థుల రిపోర్టింగ్ స్థితి తదితర అంశాలను పరిశీలించారు. స్టోర్ రూం ను పరిశీలించి గుడ్లు, కూరగాయల పరిమాణం కొనుగోలు అందించడంపై హెడ్ మాష్టర్ మరియు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌తో విచారించి, విద్యార్థులకు తాజా వస్తువులను అందించడానికి రెండు రోజులకు ఒకసారి గుడ్లు మరియు కూరగాయలు వస్తువులను కొనుగోలు చేయాలని ఆదేశించారు. డార్మటరీలు, తరగతి గదులు, స్టోర్ రూంలకు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని హెడ్ మాష్టర్ ప్రాజెక్టు ఆఫీసర్‌ను అభ్యర్థించారు. దీనితో ఆయన స్పందించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ కు ఫోన్ ఆదేశించారు.

## ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు రైతుబంధు అందాలి

**మహబూబాబాద్, జూలై11, ప్రభాతవార్త**

జిల్లాలోని ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రైతుబంధు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ.. పొడురైతులు సుమారు 20వేల మందికి పైగా రైతుబంధుకు అర్హత పొందినట్లు తెలిపారు. మొత్తంగా గతంలో రైతుబంధు పొందిన రైతులతోకలపి 2.13లక్షల మంది రైతుబంధుకు అర్హత పొందారన్నారు. అటవీహక్కు పత్రాలుపొందిన 20వేల మంది రైతులు రైతుభీమాకు అర్హులని తెలిపారు. రైతుబంధు రాని రైతుల వివరాలు వెంటనే సేకరించి వారికి రైతుబంధు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డేవిడ్, సహాయ కలెక్టర్ పింకేష్‌కుమార్, వ్యవసాయశాఖ అధికారి ఛత్రునాయక్, ట్రైబల్‌వెల్ఫేర్ ఉపసంచాలకులు ఎర్రయ్య, లక్ష్మీనారాయణ, శోభన్‌బాబు, నరేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ రసాయనశాస్త్ర విభాగ పరిశోధకుడు జేకె. ప్రశాంత్‌కుమార్‌కు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**

కేయూ రసాయనశాస్త్ర విభాగ పరిశోధకుడు జేకె.ప్రశాంత్ కుమార్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ జేకె.ప్రశాంత్‌కుమార్ సింథసిస్, క్యారక్టరైజేషన్ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ సాలిడ్ ఆసిడ్ క్యాటలిస్ట్స్ ఫర్ ఆర్గానిక్ రియాక్షన్స్ అనే అంశంపై విభాగ గైడ్, హైదరాబాద్ ఐఐసీటీ ఆచారుయలు, ఆచార్య బి.మహిపాల్‌రెడ్డి పర్యవేక్షణలో పూర్తిచేశారు. పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు జేకె.ప్రశాంత్ కుమార్‌ను అభినందించారు.

# విరాట్‌నగర్‌లో కార్డెన్ సెర్చ్ : పత్రాలు లేని 40 వాహనాలు స్వాధీనం





సత్తుపల్లి, జూలై 11, ప్రభాతవార్త:

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని విరాట్ నగర్‌లో కల్లూరు ఏసీపీ బొజ్జా రామానుజం ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణ, రూరల్ సీఐలు టి. కరణాకర్ సీహెచ్.హనోక్ మరియు సిబ్బందితో మంగళవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. డీజీపీ అంజన్ కుమార్ ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీసులోభాగంగా కల్లూరు డివిజన్ పరిధిలోని సిబ్బందితో ఇంటింటికి తిరిగి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో గుర్తింపు పత్రాలు లేని 40 ద్విచక్రవాహనాలను స్వాదీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం విరాట్ నగర్ వాసులతో ఏసీపీ రామానుజం మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసులతో భాగంగా తాము ప్రజలతో మమేకమై పోలీస్ చట్టాలు, వాటిపై అవగాహన కొరకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా గ్రామాలలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని ఈ సందర్భంగా ఏసీపీ రామానుజం కోరారు. బంగారాలు, వెంటి తాకట్టు పెట్టే విషయాలలో కూడా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తొందరపడి తాకట్టులు పెట్టి మోసపోవద్దని సూచించారు. కార్డెన్ సెర్చ్‌లో స్వాధీనం చేసుకున్న 40 ద్విచక్రవాహనాలకు సంబంధించిన యజమానులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి వారి వాహనాలు తీసుకెళ్లవచ్చని ఈ సందర్భంగా ఏసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ పరిధిలోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, ఏన్కూరు ఐదు పీఎస్‌ల పరిధిలోని ఎస్ఐలు రాము, వీర ప్రసాద్ తదితర ఎస్ఐలతో పాటు 40 మంది పోలీస్ సిబ్బంది కార్డెన్ సెర్చ్‌లో పాల్గొని తనిఖీలు నిర్వహించారు.

# రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు ఎమ్మెల్యే సండ్ర నిరసన





సత్తుపల్లి, జూలై 11, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఉచితంగా 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తుండటాన్ని తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అమెరికాలో జరిగిన ఓ సభలో కరెంటుపై వ్యాఖ్యానించడాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆద్వర్యంలో సత్తుపల్లిలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ అమెరికా వేదికలో రేవంత్ రెడ్డి రైతులకు కరెంటు 3. గంటలు సరిపోతుంని అనడాన్ని తీవ్రంగా ఎమ్మెల్యే సండ్ర ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఇస్తున్న 24 కరెంటును 3. గంటలకు కుదిస్తానని అనడాన్ని ఎమ్మెల్యే సండ్ర రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను విమర్శించారు. 24గంటల కరెంటు ద్వారా తెలంగాణ రాష్ట్రం వెలుగులతో నిండిఉందని,

దేశానికి తిండి గింజలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం అని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ చేసి రింగ్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష; కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, గ్రాండ్ మౌలాలి, షేక్. చాంద్‌పాషా, వీరపనేని రాధిక బాబి, ప్రవీణ్, అ నీల్, బీఆర్ఎస్ మండల యూత్ అద్యక్షులు వల్లభనేని పవన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**సైడ్ డ్రైన్‌లు పరిశీలించిన ఎమ్మెల్యే :**

సత్తుపల్లి పట్టణ పరిధిలోని సిద్దారం రోడ్డు సమీపంలో రూ. 3 కోట్ల తో నిర్మిస్తున్న సీసీ డ్రైన్‌ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే సండ్ర పరిశీలించారు. ఈ డ్రైన్స్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు ధీటుగా అధికారుల పర్యవేక్షణలో వేగవంతంగా పూర్తి చేయించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అధికారులను కోరారు. ఎమ్మెల్యే సండ్రవెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సీపీఎం సానుభూతిపరుడి మృతి

### నివాళులర్పించిన తమ్మినేని, పోతినేని

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్



మండలంలోని ఆరెంపుల గ్రామం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సీపీఎం సానుభూతిపరుడు భట్టి రాజేష్(30) మృతిచెందాడు. స్థాని కులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన భట్టి రాజేష్ సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కాగా రోజు మాదిరిగానే సుబ్లేడ్ గ్రామం నుంచి ఖమ్మం వస్తుండగా ఆరెంపుల వద్దకు రాగానే ఖమ్మం వైపు నుంచి వరంగల్ వైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి రాజేష్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో రాజేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రాజేశ్ మృతదేహాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు సందర్శించి నివాళ్లర్పించారు. మృతునికి 9నెలల కుమారుడు ఉన్నాడు. నివాళ్లర్పించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు బండి రమేష్, వై విక్రమ్, మాదినేని రమేష్, షేక్ బషీరుద్దీన్, జబ్బార్, మీరా, కొమ్ము శ్రీను, నండ్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## సత్తుపల్లిలో బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ మంజూరు

### బ్రహ్మణ కమ్యూనిటీ హాల్‌కు రూ. 50 లక్షల చెక్కు అందజేత



సత్తుపల్లి, జూలై 11, ప్రభాతవార్త:

సత్తుపల్లిలోని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గాను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీ వీరయ్య రూ. 50 లక్షల మంజూరు అనుమతి పత్రాన్ని ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొడిమెల అప్పారావు, ఊటుకూరు వినోద్‌రావు, గౌరవ అధ్యక్షులు మహంకాళి శర్మలకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది. త్వరలో బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులు చేపట్టి త్వరలో నిర్మాణ పనులు కూడా పూర్తి చేస్తామని ఆ సంఘ బాధ్యులకు ఎ మ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర బాధ్యులు పేరాల వాణి, మాదిరాజు పుల్లారావు, మండల కమిటీ బాధ్యులు మల్లిఖార్జునరావు, రమణరావు తదితరులున్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కె. సుజాత తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## హురాంబీ మృతికి ఎమ్మెల్యే నివాళి



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 11

ప్రముఖ కవి యాకూబ్ మాతృమూర్తి హురాంబీ మృతి చెందడంతో మంగళవారం ఆమె భౌతిక కాయానికి వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ నివాళులర్పించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతున్న హురాంబీ ఖమ్మంలో తన కూతురు జాన్‌బీ ఇంట్లో మృతి చెందారు స్వంత గ్రామమైన రొట్టమాకురేవుకు తీసుకవచ్చారు. కవి యాకూబ్‌తో పాటు కుటుంబసభ్యులను ఎంఎల్ఏ పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు పెదబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, రైతుబంధు కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావు, సొసైటీ వైస్‌చైర్మన్ దారావత్ మంగీలాల్, కారేపల్లి సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, ఎంపిటిసిల సంఘం అద్యక్షులు దారావత్ పాండ్యానాయక్, శివరాత్రి పార్వతి అచ్చయ్య, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు భూక్యా రంగారావు, బత్తుల శ్రీనివాస్, చాగంటి కోటయ్య, వడ్డె శ్రీను, మండెపూడి కోటి, అడపా పుల్లారావు, డేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, వాంకుడోతు నరేష్, భూకా య్ రాంకిషోర్‌నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస్‌పాషా, షఫీ, బానోతు కోటి, గుగులోతు హరు, షేక్ మున్నీర్‌పటేల్ షంషుద్దీన్, మణికొండ నాగేశ్వరరావు, తొగర రమేష్,ఎండి హనీఫ్, బానోతు వీరన్న, ఆదెర్ల రామారావు, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్‌షాక్‌కు గురై మూగ జీవాలు మృతి

### పంచాయతీ, విద్యుత్ శాఖల నిర్లక్ష్యమే అంటూ ఆరోపణలు

దమ్మపేట, జూలై 11 ప్రభాతవార్త:





మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని త్రాగునీటి మోటర్ వద్ద మూగజీవాలు విద్యుత్‌షాక్‌కు గురై మంగళవారం మరణించాయి. పంచాయతీ సిబ్బంది, విద్యుత్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహారించడంతో కోతులు, గేదెలు విద్యుత్‌షాక్‌కు గురై మరణించాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. త్రుగునీటి మోటర్ వద్ద కరెంట్ వైర్‌లు కిందలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉండటంతో గత రెండు రోజులుగా మూగ జీవాలు విద్యుత్‌షాక్‌కు గురై ప్రాణాలు వదులుతున్నాయి. ఈ విషయంపై విద్యుత్ శాఖ అధికారులను, పంచాయతీ అధికారులను స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నప్పటికి వారి వద్ద నుండి ఎటువంటి స్పందన లేక పోవడం దురదృష్టకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఈవిషయంపై ఉన్నతాదికారులు స్పందించి సంఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

అశ్వాపురం,జులై11,ప్రభాతవార్త.



మండలపరిధిలోని సీతారామపురం గ్రామానికిచెందిన బాణాల రాంరెడ్డి(45)భద్రాచలంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చేసిన శస్త్రచికిత్స వికటించి మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్ తరలిస్తుం డగా మంగళవారం మృతిచెందాడు. మృతునికి ఏడవ తారీఖున చేతికి శస్త్రచికిత్స చేస్తున్న క్రమంలో సీరియస్ కాగా అక్కడినుండి ఖమ్మం హాస్పిటల్‌కు,మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.భద్రాచలం హాస్పిటల్‌లో చేసిన శస్త్రచికిత్స వికటించి మరణించాడని ఆరోపిస్తూ కుటుంబసభ్యులు భద్రాచలం హాస్పిటల్ ముందు మృతదేహంతో ధర్నా చేపడుతున్నట్లు సమాచారం.




# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.పద్మ**

**-2వ రోజు కొనసాగుతున్న కార్మికుల సమ్మె**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కార్మికులకు పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు జీ.పద్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం కొనసాగింది. దుమ్ముగూడెం విద్యవనరుల కేంద్రం వద్ద సమ్మె చేస్తున్న కార్మికులను ఉద్దేశించి జీ.పద్మ మాట్లాడుతూ .. మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కోత విధిస్తూ పథకాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తుందని, సకాలంలో బిల్లులు



రాక కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఫిబ్రవరి 17న టీఆర్ఎస్ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో కార్మికులకు రూ.2వేల వేతనం ఇస్తున్నట్లు ప్రకటించి నేటికి ఇవ్వకపోవడం అన్యాయమని ఆమె ఆరోపించారు. కార్మికులకు పెంచిన వేతనంతో పాటు ఏరియర్ చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఎగ్ బిల్లులు చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు ఇవ్వాలని, కార్టన్, యూనిఫాం అందించాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, వంట షెడ్‌లు, వంట పాత్రలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరవధిక సమ్మెకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈవో కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా కమిటీ సభ్యులు చిన్నక్క, సీతమ్మ, కుమారి, చెల్లెమ్మ, ముత్యాలమ్మ, బాయమ్మ, బుల్లెమ్మ, పాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అంగన్‌వాడీ టీచర్ మృతి

**-మృతదేహానికి నివాళులు అర్పించిన సీఐటీయూ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్‌లు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఎల్.ఎన్.రావుపేట గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న పొడియం జానకమ్మ (37) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందింది. మృతదేహాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.బ్రహ్మాచారి, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జీ.పద్మ, పలువురు అంగన్‌వాడీ టీచర్‌లు మంగళవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గత కొద్ది కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ అంగన్‌వాడీ టీచర్ జానకమ్మ మృతిచెందడం బాధాకరమని సీఐటీయూ యూనియన్‌లో ఉండి అంగన్‌వాడీ రంగంలో చురుకుగా పాల్గొనే సభ్యురాలని అంగన్‌వాడీ సమస్యల కోసం చురుకైన పాత్ర పోషించి పోరాటాలు నిర్వహించిందని వారు గుర్తుచేస్తున్నారు. ఆమె మృతి సీఐటీయూ యూనియన్‌కు తీరని లోటని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న మేనేజర్‌కు సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం జిల్లా కేంద్ర సహాయ సహకార బ్యాంకు లక్ష్మీనగరం శాఖలో గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న మేనేజర్ ప్రసన్న ప్రియను దుమ్ముగూడెం పీఏసీఎస్ ఛైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది ఆమెను శాలువాతో సత్కరించి సన్మానించారు. మంగళవారం డీసీసీబీ బ్యాంకులో ఆమెను సన్మానిస్తూ దుమ్ముగూడెం మండలంలోని రైతులకు డీసీసీబీ బ్యాంకు ద్వారా ఎన్నో సేవలందించారని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ దుమ్ముగూడెం సీఈవో యు.ముత్తయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 1వ తేదీలోపు విద్యుత్ సంస్థల్లో వేతనాలు చెల్లించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::

విద్యుత్ సంస్థల్లో మునుపెన్నడూ లేని విధంగా 5,8,11వ తారీఖులు దాటినా ఇంతవరకు వేతనాలు చెల్లించలేదని, ప్రతి నెల 1వ తేదీ లోపు జీతాలు ఇవ్వాలని టీఎస్‌యూఈఈయూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డివిజన్ కార్యాలయాల ముందు సీఐటీయూ తలపెట్టిన మహాధర్నాను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ రమేష్, డీఈ జీవన్‌కుమార్‌లకు మెమోరాండంను సమర్పించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరి బొల్లి వెంకటరాజు, డివిజన్ అద్యక్ష, కార్యదర్శులు తోటపల్లి సురేష్, పదిలం శ్రీనివాసరావు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాములు, ఇరుగు శ్రీనివాస్, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యాత్రికుడికి తీవ్రగాయాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దైవదర్శనానికి అని పర్ణశాల పుణ్యక్షేత్రానికి ఆటోలో ప్రయాణిస్తున్న భక్తులు రోడ్డు ప్రమాదానికి గురైన సంఘటన మంగళవారం దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూల్‌కు చెందిన మర్రి శ్రీరాములు అనే భక్తుడు తన కుటుంబసభ్యులతో కలిసి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు ఆటోలో వెళ్తుండగా దుమ్ముగూడెం మండలం ములకపాడు క్రాస్‌రోడ్డు వద్ద అకస్మాత్తుగా వచ్చిన ద్విచక్రవాహనాన్ని తరలించబోయి ఆటో పల్టీ కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న మర్రి శ్రీరాములుకు చెయ్యి విరిగింది. ఆయనతో పాటు ఆయన కుటుంబసభ్యులకు స్వల్పగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించారు. పీహెచ్‌సీలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా వారిని భద్రాచలం తరలించారు.



## దళిత బంధుకై భద్రాచలంలో జూలై 14న డివిజన్ స్థాయిలో జరిగే దీక్షకు తరలిరండి

చర్ల ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గ కేంద్రాల్లో జూలై 14న దళితబంధులో సమన్యాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న దీక్షలకు జిల్లా భద్రాచలం డివిజన్ స్థాయిలో ఉన్న మూలలు నియోజకవర్గ కేంద్రమైన భద్రాచలం అంబేద్కర్ సెంటర్ వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి నిట్ట అబ్బులు, గౌరవ అధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్‌రావు, తోటమల్ల విజయరావు, కారంపూడి సాల్మన్‌రాజ్, తోటమల్ల శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు రుంజ రాజా, బేడా బత్తిని శ్రీనివాసరావు, కర్రి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన

చర్ల ప్రభాతవార్త:

చర్ల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హెడ్ మిస్సెస్ భవానీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం బాలుర ఉన్నత పాఠశాలలో హెడ్ మాస్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మోటివేషనల్ స్పీకర్ జవ్వాది వెంకటేశ్వరబాబు, కొత్తగూడెం ఆధ్వర్యంలో సెషన్స్ నిర్వహించారు. చదువు దాని ప్రాముఖ్యత, ఏఫక్టీవ్ కమ్యూనికేషణన స్కిల్స్, జ్ఞాపక శక్తి టెక్నిక్స్, విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అనే విషయాలపై అవగాహన కల్పించారు. పాఠశాలల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెను ఉధృతం చేస్తాం

**-రాష్ట్ర జేపీసీ చైర్మన్, సీఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**

చర్ల ప్రభాతవార్త:

ప్రభుత్వం వెంటనే స్పందించి జేఏసీ నాయకత్వంతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్లు అంగీకరించి సమ్మెను విరమింపజేయాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని పోటీ కార్మికులను పెడితే తీవ్రస్థాయిలో ప్రతిఘటిస్తామని, రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ హెచ్చరించారు. 6వ తేదీ నుండి ప్రారంభమైన నిరవధిక సమ్మె రాష్ట్రవ్యాప్తంగా నూటికి నూరు శాతం సంపూర్ణంగా సమరశీలంగా జరుగుతుందని తెలిపారు. జిల్లా జేఏసీ చైర్మన్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ అధ్యక్షతన చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాల పంచాయతీ కార్మికుల సదస్సును భద్రాచలంలో నిర్వహించారు. ఈ సదస్సుకు మఖ్యతిథిగా హాజరైన పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలకు పోయి సమ్మె ఉధృతం కావడానికి ప్రభుత్వమే కారణం అవుతుందని పేర్కొన్నారు. పంచాయతీ కార్మికుల ప్రాణాలు అంటే ప్రభుత్వానికి లెక్క లేదని అందుకనే సమస్యలు పరిష్కారం చేయటం లేదని పేర్కొన్నారు. దున్నపోతు మీద వాన పడినట్టుగా నట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని శూలాలతో పొడిచి లేపుతారని హెచ్చరించారు. ప్రభుత్వం దిగివచ్చి చర్చలు జరిపితే సానుకూల వాతావరణంలో చర్చలు జరపటానికి చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి జేఏసీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. సమ్మెను ఐక్యంగా పట్టుదలతోటి సమశీలంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. సదస్సు అనంతరం సిఐటియు కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి, జిల్లా జేఏసీ నాయకులు ప్రసాద్, వెంకన్న, వెంకట నరసయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి.నర్సా రెడ్డి, ఏఐటీయూసీ పట్టణ నాయకులు విశ్వనాథం, నాలుగు మండలాల గ్రామపంచాయతీ యూనియన్ల మండల నాయకులు రాయల రాములు, బర్ల తిరుపతయ్య, కాపుల రవి, తోకల నరేష్, చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# కసాయి తండ్రిని కఠినంగా శిక్షించండి

## -పోలీస్‌స్టేషన్‌లో గ్రామమహిళల ఆవేదనలతో విన్నపం-పోలీసుల అదుపులో నిందితుడు?



మధిర,జూలై11(ప్రభాతవార్త)

సోమవారం రాత్రి కిరాతంగా తన పిల్లలను హతమార్చిన మధిర మండలంల రాయపట్నం గ్రామానికి చెందిన నిందితుడు పార్శపుశివరామగోపాల్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున మంగళవారం పట్టణ పోలీస్‌స్టేషన్ చేరుకుని ఆవేదనపూరిత నిరసనతో విన్నపాన్ని చేసారు. విషాధవదనాలతో ఓపక్క కన్నీటిపర్యంతమవుతున్న మృతులైన పిల్లల తల్లి కుటుంబసభ్యులను ఓదార్చడం గ్రామస్తులకు గా మారింది. తండ్రిచేతిలో మృత్యువాత పడిన పిల్లలు రామకృష్ణ(8) ఆరాధ్య(6) మృతదేహాలకు స్థానిక ప్రభుత్వ సిహెచ్‌సిలో వైద్యుల సమక్ష్యంలో పోస్ట్‌మార్టం నిర్వహించిన అనంతరం కుటుంబసభ్యులకు అందచేసారు. పోస్ట్‌మార్టం సందర్భంగా ఆసుపత్రి వద్దకు పెద్దఎత్తున చేరుకున్న గ్రామస్తులు మహిళలు నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నాడన్న సమాచారం తెలుసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చి నిందితున్ని చంపివేయాలని, లేకుంటే బయటకు వచ్చి భార్యను ఇతర కుటుంబసభ్యులను కూడా చంపివేస్తాడని ఆక్రంధనలతో ఎస్ఐ సోమసతీష్‌కుమార్‌ను వేడుకోవడం అక్కడికి చేరుకున్న వారి మనసులను కలచివేసేలా మారింది. వారిని వారించి నిందితునికి చట్టపరిధిలో కఠిన శిక్ష పడుతుందని, న్యాయం చేస్తామని హామీ ఇచ్చి సముదాయించడంతో మహిళలు శాంతించారు. కాగా కలిచివేసిన పిల్లల హత్య సంఘటన నేపథ్యంలో పోలీసులు నిందితున్ని పట్టుకోవడానికి వైరా ఎసిపి రహమాన్ నేతృత్వంలో మధిర సిఐ జె.వసంత్‌కుమార్,ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసారు. వారి ప్రయత్నాలు ఫలించి నిందితున్ని ఎర్రుపాలెం మండలం మీనవోలు ప్రాంతంలో హత్యజరిగిన అర్ధరాత్రి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. మృతదేహాలను ఆర్‌కెరెస్క్యూటీం సభ్యులు దోర్నాలరామకృష్ణ ఆధ్వర్యంలో రాయపట్నం తరలించారు. గ్రామంలో పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ఎర్రుపాలెం ఎస్ఐ సురేష్,రూరల్ ఎస్ఐ రఫిలతో ముందస్తు చర్యలు సిఐ నేతృత్వంలో చేపట్టారు.

కుటుంబాన్ని పరామర్శించిన 'లింగాల' : తండ్రి చేతిలో అసువులుబాసిన చిన్నారుల మృతదేహాలను జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ సందర్శించి తల్లి,కుటుంబసభ్యులను ఓదార్చారు. అలాగే నిందితునికి కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆయన కోరారు.

# అభివృద్ధికార్యక్రమాల భూమిపూజలో 'లింగాల'

**-'ధరణి' పై అధికారులు,రైతులతో సమీక్ష**

మధిర,జూలై11(ప్రభాతవార్త)



మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద సిఎం కెసిఆర్ మంజూరు చేసిన రూ.10లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు మంగళవారం జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ భూమిపూజ చేసారు. గ్రామసర్పంచ్ బాదాకృష్ణారెడ్డితో కలిసి ఈకార్యక్రమంలో పాల్గొన్న లింగాల మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రం బంగారు తెలంగాణగా మారుతుందన్న ముందుచూపుతో ముఖ్యమంత్రి పల్లెల అభివృద్ధికి ప్రణాళికా యుతంగా కృషిచేస్తున్నారన్నారు. పల్లెప్రగతి కార్యక్రమంతో పాటు జిల్లాలోని ప్రతిపంచాయితీకి రూ.10లక్షల అభివృద్ధి నిధులను సిఎం మంజూరు చేసారన్నారు. ఈకార్యక్రమంలో గ్రామకార్యదర్శి హరికృష్ణ, పలువురు బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**తహశీల్దార్ కార్యాలయంలో'ధరణి'పై సమీక్ష :** మండల తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్న కమల్‌రాజ్ ప్రత్యేకించి ధరణిపోర్టల్ ద్వారా జరుగుతున్న కార్యకలాపాలపై అధికారులను స్థానిక సిబ్బందితో చర్చించారు. పలు అంశాలపై ఆయన వారిని ప్రశ్నించి సమాధానాలు విన్నారు. ఈక్రమంలో అక్కడకి వచ్చిన రైతులతో మాట్లాడిన ఆయన వారి సమస్యలను, ధరణివలన తలెత్తిన ఏదైనా ఇబ్బందులుంటే తెలపాలని కోరారు. అనంతరం ఆయన మండల పరిషత్‌లోని తన ఛాంబర్‌లో ప్రజలతో కలిసి వారి సమస్యలపై వినతిపత్రాలను తీసుకున్నారు.

## 1,026 క్వింటాళ్ళ పిడియఫ్ బియ్యం

# పది లక్షల 72 వేలకే వేలం...?

దమ్మపేటరూరల్,జులై 11 ప్రభాతవార్త :

ప్రభుత్వం నిరుపేదలకు ప్రతినెలా ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని మిల్లర్ల వద్ద నుండి ఒక్కో కెజికి అధిక ధరలు వెచ్చించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. వీటిని ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తుంది.ఈ నేపథ్యంలోనే అక్రమంగా తరలిపోతున్న పిడియఫ్ రేషన్ బియ్యాన్ని కొందరి సమాచారం మేరకు పోలీసులు అధుపులోకి తీసుకుంటారు.వాటిని దగ్గరలో ఉన్న గోడౌన్‌లలో నిల్వ చేస్తారు. వీటిని జిల్లా కలక్టర్, జాయింట్ కలక్టర్, సివిల్ సప్లై అధికారుల సూచన మేరకు స్థానికంగా ఉన్న తహశీల్దార్ల ద్వారా బహిరంగ వేలం ప్రకటన వేసి లైసున్స్ దారులను వేలం పాటలో పాల్గొనెలా రెవిన్యూ అధికారులు చూస్తారు. ఇదే క్రమంలో గతంలో అధుపులోకి తీసుకున్న 1026 క్వింటాళ్ళ పిడియఫ్ బియ్యాన్ని ఉన్నతాధికారుల ఆదేశానుసారం స్థానిక మండల తహశీల్దార్ సమక్షంలో వేలం జరిగింది. ఇందుకు గాను ఖమ్మం, అశ్వారావుపేట, మండలపల్లి నుండి ఐదుగురు సభ్యులు వేలంలో పాల్గొన్నారని సమాచారం. ఎవరైతే అర్హత కలిగిన ట్రేడర్స్, కోళ్ళ ఫారం వ్యాపారులు ఉన్నారో వారే ఇట్టి పిడియఫ్ బియ్యాన్ని వేలంలో పొందేందుకు అర్హులుగా గుర్తిస్తారు. నేటి రోజుల్లో ప్రభుత్వ ధర ప్రకారం చూసినప్పటికీ 1026 క్వింటాళ్ళ బియ్యానికి 10లక్షల 72 వేలకంటే ఎక్కువగా వచ్చే అవకాశాలున్నాయని కొందరి ఆరోపణ. ఐతే ఇట్టి బియ్యాన్ని తక్కువ ధరకు వేలం పొందే దిశగా స్థానిక లైసెన్స్ వ్యాపారులతో అధికారులు చేతులు కలిపి ఉంటారేమోననే అనుమానాలు పలువురు చర్చించుకుంటున్నారు.

వాస్తవంగా ఇట్టి బియ్యాన్ని కొందరు అక్రమార్కులు వేలంపాట ద్వారా చేజిక్కించుకొని తిరిగి వాటిని రైస్ బ్యాగులను మార్చి మార్కెట్‌లలోకి విడుదల చేస్తున్నారనే అనుమానాలు ప్రజలలో ఉన్నాయి. అప్పుడు వాటి విలువ కెజికి దాదాపుగా 30 నుండి 40 వరకు ఉండే అవకాశాలున్నాయి. అంతేగాక వేలంలో దక్కించుకున్న కొందరు రైస్ మిల్లర్లకు బినామీలుగా ఉంటున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఐతే వేలంపాట కు వచ్చిన వారికి గోడౌన్ లలో స్టాకు ఉన్న వేలం పాడే పిడియఫ్ బియ్యాన్ని చూపాల్సి ఉందా...? లేదా...? అవేమీ లేకుండానే వేలం ఎలా వేశారనేది కొందరి అనుమానం. గోడౌన్ ఇన్‌చార్జికి కూడా ఇట్టి విషయం తెలియదని సమాదానం ఇవ్వడం వెనుక రహస్యమేమిటో అర్ధం కాని పరిస్థితి. ఆ విషయం పై స్థానిక తహశీల్దార్ ను వివరణ కోరగా , ఇప్పటికే రెడుసార్లు వివిద ప్రభుత్వ కార్యాలయాలలో, జిల్లా కలక్టర్ కార్యాలయాలలో నోటీస్ బోర్డులలో నోటీస్‌లను పెట్టామని అన్నారు. అంతేగాక జిల్లా కలక్టర్ ఆదేశానుసారమే ఈ వేలం జరుగుతం దని, పాట దక్కించుకున్న వారు బ్యాంకుల లో డిడి రూపంలో నేరుగా నగదు చెల్లించాలని అన్నారు. మొత్తం పట్టుకున్న పిడియఫ్ బియ్యం 1026 క్వింటాళకు కెజి రూ.10.45 పైసల ధర ప్రకారం వేలంపాట ను అందించడం జరిగిందన్నారు. ఎవరికి వేలం దక్కినా దానిలో తన ప్రమేయం ఉంటుందనుకోవడం సరైంది కాదన్నారు.బహిరంగ ప్రకటన వేశారా అనే ప్రశ్నకు సమాదానంగా తహశీల్దార్ కార్యాలయం, ఇతరత్రా ప్రభుత్వ కార్యాలయాలు బహిరంగమే కదా అని సమాదానం ఇచ్చారు.




## పంచాయతీ కార్మికుల సమ్మెకు బిజెపీ సంఘీభావం



బోనకల్ ప్రభాతవార్త:

స్థానిక మండల కార్యాలయం వద్ద గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని, కార్మికుల శిభిరాన్ని సోమవారం సందర్శించిన భారతీయ జనతా పార్టీ నాయకులు సమ్మె చేస్తున్న పంచాయతీ సిబ్బందితో కలిసి కళ్లకు గంతలతో మోకాళ్లపై నిలబడి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీనాయక్, ఇతర నాయకులు మాట్లాడుతూ.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రతిరోజు బ్రతుకు కోసం, ఆత్మగౌరవం కోసం కొట్లాట జరుగుతూనే ఉందని, అమరవీరుల ఆకాంక్షలు నెరవేరలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని భ్రస్టు పట్టించారని, అవినీతి ఊబిలో దింపారని, ఉద్యోగస్తులకు, కార్మికులకు సరైన జీతాలు ఇవ్వకుండా నరకయాతన చూపిస్తున్నారన్నారని, పల్లెలను, పట్టణాలను ప్రతి రోజు శుభ్రం చేసే గ్రామపంచాయతీ సిబ్బందుల పట్ల, వారి డిమాండ్‌లను పట్టించుకోకుండా ఈ గుడ్డి ప్రభుత్వం కక్ష సాధింపుతో నిరంకుశ ధోరణి అవలంబిస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లూరి సురేష్, సీనియర్ నాయకులు మందపల్లి పాపారావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

కట్టంగూర్, జూలై 11 ప్రభాతవార్త

రైతులకు మూడు గంటల విద్యుత్‌చాలని ఎద్దేవా చేసిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని జడ్పీటిసి తరాల బలరామ్ డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేసిన ప్రకటనను నిరసిస్తూ మంగళవారం మండలకంఏద్రంలో బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీదని,గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనన్నారు. మరోసారి తన రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ బయటపెట్టుకుందని, దీనిని తెలంగాణ రైతాంగం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గుండగోని రాములుగౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, గౌరవాధ్యక్షులు ఎడ్ల పురుషోత్తంరెడ్డి, సర్పంచి నంద్యాల చైతన్యనర్సిరెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, చౌగోని జనార్ధన్, బొల్లెద్దు యాదయ్య, మేకల రమేష్, దేవరకొండ నరేష్, పులిగిల్ల వెంకన్న, జీడిపెట్టి ఉపేందర్‌రెడ్డి, రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, అంతటి నగేష్, ఐతగోని సైదులు, పొడిచేటి సైదులు,జిల్లా యాదయ్య, పోగుల సాయికుమార్, రాచకొండ యాదయ్య, పోగుల అంజయ్య, తండు నాగయ్య, యర్కల శ్రీను, దాసరి ప్రవీణ్ పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుని మృతి

కట్టంగూర్, జూలై 11 ప్రభాతవార్త

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతిచెందిన సంఘటన మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి కట్టంగూర్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం ముత్యాలమ్మగూడెంనకు చెందిన గీత కార్మికుడు కాడింగు యాదయ్య (60) రోజు మాదిరిగానే తాటిచెట్టును గీసేందుకు తాటిచెట్టుపైకి ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు జారిక్రిందపడగా తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతన్ని నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈమేరకు మృతుని భార్య కాడింగు పార్వతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ డి.రాజు తెలిపారు.




## ఘనంగా సీత్లా పండుగ సంబురాలు

ఇల్లెందు రూరల్, జూలై 11 - (ప్రభాతవార్త):



మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ ప్రజలు (సీత్లా) పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణలోని గిరిజన జాతికి చెందినటువంటి లంబాడీలు ఇదే మాసంలో వందల ఏళ్ల నుంచి సీత్లా పండుగను నిర్వహించుకుంటున్నారు. ఈ పండుగ విశిష్టత ఏమిటంటే ఈ మాసంలో వచ్చేటటువంటి అధిక వర్షాల నుంచి పశుసంపదను కాపాడుకోవడానికి వాటికొచ్చి రోగాల నుంచి తమ ఆరాధ్య దైవం ఉన్నటువంటి సీత్లా భవానిని ఏర్పాటు చేసుకొని ఏడు రాళ్లతో ఒక వేప చెట్టు కింద ఈ పండుగను నిర్వహిసానతరు. అదే విధంగా తమ పశువులను ఆ భవాని ఉన్నటువంటి ప్రదేశం నుంచి పొట్టేలును భవానికి బలిచ్చి దాని రక్తాన్ని ఓ గిన్నెలో పోసి రకరకాలైన చిరుధాన్యాలు కలిపి భవాని ఉన్నటువంటి ప్రదేశం నుంచి ఒకే వైపుకు పశువులను తరలిస్తూ వాటిపై రక్తంతో కలిపినటువంటి చిరుధాన్యాలను పశువులపై వెదజల్లడం జరుగుతుంది. పశువులు ఆ ప్రదేశం నుంచి వెళితే ఎలాంటి అంటురోగాలు రావని ఆ గిరిజనుల నమ్మకంతో ఈ పండుగను గిరిజన లంబాడీలు జరుపుకుంటున్నారని, ఈ విధంగా ఇదే కార్తి సందులు ఈ పండుగను నిర్వహించడం జరుగుతుంది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం, జూలై 11 - (ప్రభాతవార్త):



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. పాత పాల్వంచలోని తన నివాసంలో పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాలకు చెందిన 32 మంది పేదలకు సీఎం సహాయనిధి చెక్కులు అందించారు. మొత్తం రూ.22 లక్షల విలువైన చెక్కులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ప్రతిరోజు మంచినీరు అందించాలి

తొర్రూరు,జూలై 11,(ప్రభాతవార్త),

తొర్రూరు మున్సిపాలిటీలో ప్రతిరోజు మంచినీరు(పంపు నీరు) అందించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అధికారులను కోరారు.మంగళవారం రాజీవ్‌నగర్ లో పది రోజులుగా మంచినీరు రాకపోవడంతో మహిళలు బిందెలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి చెంది డివిజన్ కేంద్రం అయినప్పటికి పట్టణంలో మంచి నీటి సమస్య రోజురోజుకు తీవ్రమవుతుందని విమర్శించారు.మిషన్ భగీరథ నీళ్ళను నమ్ముకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్,రవి,మమత,ఎల్లమ్మ,శ్రీదేవి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీని సాధించినందుకు సీఎండీకి కృతజ్ఞతలు

కొత్తగూడెం, జూలై 11 - (ప్రభాతవార్త):

సింగరేణి రామగుండం ఏరియాలో మెడికల్ కాలేజీ సాధించినందుకు కృషి చేయడంతో పాటు మెడికల్ కాలేజీలో సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు 5 శాతం రిజర్వేషన్ కలినపంచినందుకు సంస్థ సీఎండీ శ్రీధర్‌కి టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావ్ అభినందనలు తెలిపారు. మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మెడికల్ కాలేజీలో అర్హత కలిగిన ఉద్యోగుల, కార్మికుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐదు శాతం రిజర్వేషన్‌లో భాగంగా ప్రతీ ఏడాది కార్మికుల పిల్లలకు ఏడుగురికి డాక్టర్ విద్య అవకాశం కలుగుతుందని తెలిపారు.



# పాఠశాలలో నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

- పది సంవత్సరాలు కావస్తున్నా పాఠశాలను పట్టించుకోని ప్రభుత్వాలు
- ప్రభుత్వంపై మండిపడ్డ విద్యార్థులు, తల్లిదండ్రులు



చంద్రుగొండ, జూలై 11 - (ప్రభాతవార్త):

చంద్రుగొండ మండలంలోని వెంకట్యాతండా గ్రామ పంచాయతీ కరిసెలబోడు గ్రామంలో గిరిజన పాఠశాలలో మంగళవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి పాఠశాల ఆవరణంతో పాటు తరగతి గదిలో నీరు చేరింది. ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు గదుల్లో కూర్చోలేక ఆవరణంలో నిలబడలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంతులు వచ్చే సరికి విద్యార్థులు అందరూ వరద నీటిలో నిలబడి ఉండటాన్ని చూసిన ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు తమ పాఠశాల దుస్థితిని తెలిపారు. అక్కడికి చేరుకున్న విద్యార్థులు తల్లిదండ్రులు కొందరు ప్రభుత్వంపై విరుచుకుపడానదరు. గత పది సంవత్సరాల నుంచి ఈ పాఠశాలలో ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో నీరు చేరి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని తెలిపారు. కనీసం గ్రామంలో ఉన్న నాయకులైనా పట్టించుకుంటారేమోనని నాయ కులకు మొరపెట్టుకున్నారు. నాయకులు వారి స్వలాభం కోసం పార్టీలు మారే పనిలో బిజీబిజీగా ఉన్నారు. పార్టీలు మారడం తప్ప విద్యార్థుల తలరాత మార్చే పాఠశాలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలో నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## డిగ్రీ ప్రథమ సంవత్సరానికి స్పాట్ కౌన్సిలింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, జూలై 11 (ప్రభాతవార్త) :

జనగామ పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ మహిళా కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరానికి స్పాట్ కౌన్సిలింగ్‌కి ఆసక్తిగల మహిళా అభ్యర్థుల నుంచి ఈనెల 11 నుంచి 20వ తేదీవరకు దరఖాస్తు చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ డా.యం.హరిప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్టీ విద్యార్థినిలకు 70శాతం సీట్లు, మిగతా వర్గాల విద్యార్థినిలకు పదిశాతం కలవు అని, తమ కళాశాలలో బీఎస్సీ(ఎంపీసీఎస్), బీఎస్సీ(డేట సైన్స్), బీఎస్సీ(బీజడ్‌సీ), బీఎస్సీ(ఎంజడ్సీ), బీకాం(సీఏ) బీఏ(హెచ్ఈపీ) కోర్సులు ఉన్నాయని తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్‌కు హాజరయ్యే మహిళా అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ అయిన కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, బోనోఫైడ్, ఇంటర్ మార్క్‌షీట్, ఆధార్‌కార్డు, 5-పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు, రేషన్‌కార్డు, ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు స్టడీ అండ్ కండక్ట్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 9949698695 / 9398051182 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందించిన జీపీ కార్మికులు

కొడకండ్ల, జూలై 11 (ప్రభాతవార్త) :

మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అన్ని గ్రామపంచాయతీ కార్మికుల ఆరవ రోజు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం మండల అధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందచేసి నిరసన తెలిపారు. ఉపాధ్యక్షుడు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి యాకన్న, పాల్గొన్నారు.

## రైతులందరికి రుణాలు అందించాలి

జఫర్‌గడ్, జూలై 11 (ప్రభాతవార్త :



స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులందరికి కొత్తరుణాలు అందించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జఫర్‌గడ్ మండలకేంద్రంలోని ఏపీజీవీబీ ఎదుట రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బ్యాంకు అధికారులకు అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష లోపు రుణాలను ఏకకాలంలో మాఫీచేయాలని, రైతుబంధు ధాన్యం డబ్బులు ఉపాధిహామీ డబ్బులు జమ చేయకుండా ఐతులకు వెంటనే అమలుచేయాలన్నారు. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం బ్యాంకుల్లో ప్రజల వద్ద సేకరించిన డిపాజిట్లనుంచి 18శాతం చిన్న సన్నకారు రైతులకు పంట రుణాలు ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ బ్యాంకు మేనేజర్లు అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఆర్‌బీఐ నిబంధనలు అమలు చేయని బ్యాంకు మేనేజర్లపై చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్క యాకయ్య, కాట సుధాకర్, వేల్పుల పెద్దరాములు, నీరటి కొమురయ్య, ఎర్ర రవి, ఇక్బాల్, కుమార్, మొగిలి, ప్రసాద్, వెంకటయ్య పాల్గొన్నారు.

# ఎన్నికలప్పుడే ఓటర్లు గుర్తొస్తే ఎలా..!

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*కొత్తగూడెం టౌన్, జూలై 11 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం నియోజకవర్గంలో సమస్యలు కుప్పలు తిప్పలుగా ఉన్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని గాజులరాజం బస్తీ 25వ వార్డులో ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఆయన నిర్వహించారు. జిల్లా కేంద్రంగా ఏర్పడినప్పటికీ సమస్యలు మాత్రం అలాగే ఉండిపోయాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేయకుండా ఒకరిపై ఒకరు గిల్లికజ్జాలు పెట్టుకుంటూ తొమ్మిదేళ్ల సుదీర్ఘ కాలాన్ని వృధా చేశారేని అన్నారు. పాలక, ప్రతిపక్ష పార్టీలు కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రజలను కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే ఉపయోగించుకునే ఓటు యంత్రాలుగా చూస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలు వేరు, రాజకీయాలు వేరుగా చూసినప్పుడే అభివృద్ధి ఉరకలు, పరుగులు పెడుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రజలు రోజుకు గంట పాఉట మంచినీరు సరఫరా చేయలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని విమర్శించారు. ప్రజల సమస్యలను తెలుసుకునే విషయంలో వారి పక్షాన పోరాటం చేసే విషయంలో బీఎస్పీ వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, రాయరాకుల జగదీస్, శివశంకర్, ఎస్‌కే ఆదాం, దాసరి జైసింగ్‌లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మె ఉద్యమాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

**- అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా**

*కొత్తగూడెం టౌన్, జూలై 11 - ప్రభాతవార్త:*




సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు ఆరు రోజులుగా సమ్మె ఉద్యమం నిర్వహిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్స్ జేఏసీ నాయకులు ఆరోపించారు. జీపీడబ్ల్యూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మె మంగళవారం నాటికి ఆరో రోజుకు చేరుకుంది. విధులను బహిష్కరించి నిరసనోద్యమం చేపడుతున్న కార్మికులు బస్టాండ్ సెంటర్‌లోని నిరసన శిబిరం నుంచి పోస్టాఫీస్ సెంటర్‌లోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్లకార్డులతో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, వాసిరెడ్డి మురళి, వీరన్న, అమర్, సురేష్, కిషోర్, మంజుల, కనకలక్ష్మి, సలీం మియా, వెంకన్న, ఆదిలక్ష్మి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింట్ టోర్నమెంట్‌లో పతకాలు సాధించిన వారికి అభినందనలు

*పాల్వంచ, జూలై 11 - ప్రభాతవార్త:*

పాల్వంచ థర్మల్ రిక్రియేషన్ క్లబ్ (టీఆర్‌సీ క్లబ్)లో జరిగిన జిల్లా డిస్ట్రిక్ట్ సెలక్షన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2023 పోటీల్లో అండర్ 15 డబుల్, మిక్సుడ్ డబుల్ కేటగిరిలో ఆగస్టు 17 నుంచి 20 వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు శ్రీవిద్య సూనకల్‌లో చదువుతున్న నోయల్ విన్సెంట్స్, కే.వమేష్‌లు ఎంపికయ్యారు. వీరిని తీర్చిదిద్దిన కోచ్ సుజీష్, అఫ్జల్‌ను సీఈ శ్రీనివాస్‌బాబు, కార్యనిర్వాహకులు రవికుమార్, సావిత్రిలు అభినందించారు.



## విద్యార్థినులకు సోషల్ మీడియాపై అవగాహన కల్పించిన పోలీసులు

*పాల్వంచ క్రైం, జూలై 11 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణంలోని నవభారత్ ఏరియాలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ అండ్ జేసీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు సోషల్ మీడియాపై పట్టణ సీఐ వినయ్‌కుమార్, డీఎస్పీ వెంకటేష్‌లు అవగాహన కల్పించారు. డయల్ 100, షీటీమ్స్ ప్రాముఖ్యతను వివరించారు. సెల్ ఫోన్‌లో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ లాంటి సోషల్ మీడియా యాప్‌లలో అపరిచిత వ్యక్తులతో చాట్ చేయడం వల్ల కలిగేటటువంటి దుష్పరిణామాలు చిన్న వయస్సులోనే ప్రేమ పేరుతో మోసపోయిన అనేక ఇబ్బందులు పడుతూ తమ భవిష్యత్తుని అంధకారంలా మార్చుకుంటున్నారని అన్నారు.

## జీకేవోసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

*కొత్తగూడెం, జూలై 11 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జీకేవోసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. ఏరియాజీఎం శాలెంరాజు, ఏజీఎం పర్సనల్ సామ్యుల్ సుధాకర్, జీకేవోసీ పీవో శ్రీరమేష్, మేనేజర్ మురళీలను కలిసి సమస్యలపై చర్చించారు. వీకేవోసీ ప్రారంభం అయ్యేంత వరకు కార్మికులను ఇక్కడే సర్దుబాటు చేయాలని కోరారు. చెరిపల్లి నాగరాజు, సదానందం, గోపు కుమార స్వామి, భీముడు, విప్లవ్, కలవల శ్రీనివాస్, పోశం శ్రీనివాస్, గణేష్, జేఎల్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా సీత్లా పండుగ

*జూలూరుపాడు, జూలై 11 - ప్రభాతవార్త:*

మండలంలోని గిరిజన బంజారాలు ఆషాడమాసంలో జరుపుకునే సంప్రదాయ శీత్లా పండుగను మంగళవారం నిర్వహించారు. మండలంలోని గిరిజన తండాలు వివిధ గ్రామాల్లో బంజారాలు భక్తిశ్రద్ధలతో వేడుకను జరుపుకున్నారు. బోనాలు నెత్తిన పెట్టుకొని మేళ తాళాలతో డప్పుల చప్పుళ్లతో ఊరు పొలిమేరలకు వచ్చి సీత్లా భవానికి బోనాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు పుష్కలంగా పండాలని పశువులు బాగుండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని సీత్లా భవానిని వేడుకున్నారు.




## త్రివేణిలో మాక్ ఎలక్షన్స్

*లక్ష్మీదేవిపల్లి, జూలై 11 - ప్రభాతవార్త:*




మండలంలోని స్థానిక త్రివేణి పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌సింగ్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఎన్నికలు



నిర్వహించడం, ఓటు హక్కు వినియోగించడం ఎంతో ముఖ్యమైందని, సరైన నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలపై అవగాహన చాలా అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌వో కాట్రగడనడ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, సౌజన్య, క్యాంపస్ ఇంచార్జి శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ వృక్షాలను నరికి వేయవద్దని డైరెక్టర్‌కు వినతి

*కొత్తగూడెం టౌన్, జూలై 11 - ప్రభాతవార్త:*



సింగరేణి యాజమాన్యం నూతన భవన సముదాయాలు కట్టే ముందు ఎటువంటి అడ్డంకులు లేని చెట్లను కొట్టకుండా వాటిని కాపాడాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం నాయకులు డైరెక్టర్ (పా) బలరాంను కోరారు. ఒక చెట్టు పెరగడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో మనకు ఎన్ని లాభాలు వాతావరణంలో చెట్లు నరికి వేయడం వల్ల మార్పులు చోటు చేసుకుంటున్నాయని, నూతన భవన నిర్మాణాల కోసం చెట్లను నరకడం సరికాదని, వెంటనే చెట్లను కాపాడాలని వారు కోరారు.

## రేగళ్లపెద్ద తండాలో ఘనంగా సీత్లా పండుగ

*లక్ష్మీదేవిపల్లి, జూలై 11 - ప్రభాతవార్త:*



మండలంలోని రేగళ్ల పెద్దతండా గ్రామంలో అంగరంగా వైభవంగా మేళతాళాలతో నృత్యాలతో సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ భూక్యా సోనా పాల్గొని సీత్లా భవానికి పూజలు చేశారు. పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. పెద్దలు సునావత్ కృష్ణ నాయక్, భూక్యా కిషన్ నాయక్, సునావత్ నర్సింగ్ నాయక్, కిమ్యా నాయక్, సోమ్లా నాయక్, కిషన్ నాయక్, సీతారాం నాయక్, మంగ్యా నాయక్, మోతిలాల్ నాయక్‌లు పాల్గొన్నారు.

# జాన్సన్ కిడ్స్‌లో బోనాల జాతర





ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త : నగరంలో 53వ డివిజన్‌లో గల జాన్సన్ కిడ్స్ పాఠశాలలో మంగళవారం బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 53వార్డు కౌన్సిలర్ పగడాల శ్రీ విద్య పాల్గొని పాఠశాల ప్రిన్సిపాల్ సౌభాగ్యతో కలిసి బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..బోనాల తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయలకు ప్రతీక అని కొనియాడారు. తెలంగాణ సంస్కృతి ప్రపంచానికే ఆదర్శంగా ఉందని అన్నారు. ప్రపంచ దేశాలలో తెలంగాణ బోనాలు, బతుకమ్మ పండుగలకు మంచి ఆదరణ ఉందని గుర్తు చేశారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడంలో జాన్సన్ కిడ్స్ పాఠశాల ముందు వరుసలో ఉంటుందని ఆమె తెలిపారు. పిల్లలకు చదువుతో పాటు తెలంగాణ కళలు సంస్కృతిపై అవగాహన కల్పిస్తూ ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వార్డు కౌన్సిలర్ పగడాల శ్రీ విద్యకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. బోనాల కార్యక్రమంలో భాగంగా పిల్లలు వస్త్రాభరణ ఎంతో ఆకర్షించింది.

## బహుజన్ రాజ్యంలో పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తం

**-జిల్లా ఉపాధ్యక్షుడు కే.వి.రమణ**



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: తెలంగాణలో గ్రామపంచాయతీ పారి శుధ్య కార్మికులు తమ డిమాండ్లు పరిష్కారం కోరుతూ గత ఏడు రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు. జిల్లా బీఎస్పీ నాయకులు సారపాకలోని వారి శిబిరాన్ని సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షుడు కే.వి.రమణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉండరని, కాంట్రాక్ట్ గింట్రాక్ట్ నైజాన్తే అని కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ పారిశుధ్య కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రభుత్వం కుట్రపూరితంగా ఈ పారిశుధ్య కార్మికులందరిని ఒక ప్రైవేట్ కంపెనీ రాంకీ అనే కంపెనీకి కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం పారిశుధ్య కార్మికులకే డంపింగ్ యార్డులు, చెత్త సేకరణ వంటి కాంట్రాక్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ పార్టీతోనే పారిశుధ్య కార్మికుల డిమాండ్లు నెరవేరతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ వలక ఆదిలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, జిల్లా కార్యదర్శి ఇల్లందుల శేషు, ఈసీ మెంబర్ కొప్పుల రాంబాబు, సోషల్ మీడియా ఇన్చార్జి పాడుతూరి రవీందర్ ప్రసాద్; మండల నాయకులు కణితిరాజు, కనుక సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రీటౌన్ సీఐ అబ్బయ్య బదిలీ



కొత్తగూడెం క్రైం, జూలై 11 - ప్రభాతవార్త: కొత్తగూడెం త్రీటౌన్ సీఐ అబ్బయ్య బదిలీ అయ్యారు. వరంగల్ కమీషనరేట్‌కు ఆయనను అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో ఆయన బుధవారం తన విధుల నుంచి రిలీవ్ అవ్వనున్నట్లు సమాచారం.

**- త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు 20వ ర్యాంకు**

రాష్ట్రస్థాయి ర్యాంకుల్లో కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు బెస్ట్ పెర్ఫార్మెన్స్‌లో 20వ ర్యాంకు దక్కింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ఈ పోలీస్ స్టేషన్ ఒక్కటే ర్యాంకు దక్కించుకుంది. తమ స్టేషన్‌కు ర్యాంకు దక్కడం పట్ల ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య హర్షం వ్యక్తం చేశారు. కాగా అబ్బయ్యను వరంగల్ కమిషనరేట్‌కు బదిలీ చేస్తూ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులను చేర్పించిన ఏటీడీవో



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : నన్నపనేని పాఠశాలలో చదివి టీసీ తీసుకుని ఆర్థిక వెనుకబడి ఏ పాఠశాలలో చేరాలనే సతమతమవుతున్న విద్యార్థులను భద్రాచలం ఐటిడిఏ ఏటీడీవో నర్సింహారావు ఆ విద్యార్థులను దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మంగళవారం చేర్పించారు. భద్రాచలంలో సోషల్ వర్కర్ ఆవుల సుబ్బారావు ఈ విద్యార్థుల యొక్క ధీనస్థితిని విద్యార్థులకు చదువు పట్ల ఉన్న కుతూహలాన్ని గమనించి ఏటీడీవో నర్సింహారావుకు సమాచారం అందించగా ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాలలో చేర్పించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్య గురించి తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరించారు. చదువు పట్ల మక్కువ ఉండి ఏ పాఠశాలలో చేరాలనే సతమతమవుతున్న తరుణంలో మాకు సహకరించిన ఆవుల సుబ్బారావు ఐటిడిఏ అధికారి నర్సింహారావులకు ఆ విద్యార్థులు చౌడె లక్ష్మణ్, సోయం దేవదాస్, సోడి నాగేంద్రలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణరావుపేట పాఠశాల హెచ్.ఎం.నాగేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి గోస తీరేనా.?

**- గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు జాడ లేదు**

**- కుమ్మరిగూడెంలో ఇబ్బంది పడుతున్న ప్రజలు**



పాల్వంచ, జూలై 11 - ప్రభాతవార్త: పాల్వంచ మండల పరిధిలోని సోములగూడెం గ్రామ పంచాయతీ కుమ్మరిగూడెంలో గత పది రోజులుగా మంచినీటి సౌకర్యం, ఎన్నో రోజుల నుంచి విద్యుత్ దీపాలు వెలుగక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో కుమ్మరిగూడెం గ్రామాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్నటువంటి ప్రధాన సమస్య నీటి సమస్య, విద్యుత్ వీధి దీపాలు వెలగట్లేదని, పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఎన్నో సార్లు చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదని, వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపా శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-డా.తెల్లం వెంకట్రావు**



భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త : మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కార్మికులకు పెంచిన వేతనాలు ఏరియర్స్ తో చెల్లించాలని డా.తెల్లం వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కోత విధిస్తూ పథకాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తుందని, సకాలంలో బిల్లులు రాక కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఫిబ్రవరి 17న టీఆర్ఎస్ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో కార్మికులకు రూ.2వేల వేతనం ఇస్తున్నట్లు ప్రకటించి నేటికి ఇవ్వకపోవడం అన్యాయమని ఆరోపించారు. కార్మికులకు పెంచిన వేతనంతో పాటు ఏరియర్ చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఎగ్ బిల్లులు చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు ఇవ్వాలని, కార్టన్, యూనిఫాం అందించాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, వంట షెడ్లు, వంట పాత్రలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డా.తెల్లం వెంకట్రావు వెంట నవాబు, ఫైయాజ్, రసూల్, మహిళా నాయకులు జాస్తి గంగా భారతి,పిట్టల లక్ష్మీకాంతం,బి.భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

## పర్ణశాల కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగం చేసిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర, సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథ నాయకుడు సాయన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం ఎంపీడీవో కార్యాలయంలో ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో తునికి శంకర్, తునికా బాబు, నర్సింహా, నరేష్, తునికా రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## 14న జిల్లా స్థాయి ఎంపికలు

కొత్తగూడెం స్పోర్ట్స్, జూలై 11 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర క్రీడల పాఠశాలలో 4,5 తరగతుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 14వ తేదీన జిల్లాస్థాయిలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జిల్లాస్థాయి ఎంపికలు ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతాయని, జిల్లా స్థాయి ఎంపికలకు హాజరయ్యే వారు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని రావాలని చెప్పారు. మండల స్థాయి నుంచి ఎంపికైన బాలబాలికలు మాత్రమే జిల్లాస్థాయి ఎంపికలకు హాజరుకావాలని ఆయన సూచించారు.

# దేశ ప్రజల అస్థిత్వానికి ఆచార వ్యవహారాలకు గొడ్డలిపెట్టుగా మారిన బీజేపీ

-రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: దేశ ప్రజల అస్థిత్వానికి వారి తరతరాల సాంప్రదాయ సాంస్కృతిక ఆచార వ్యవహారాలకు బీజేపీ గొడ్డలిపెట్టు మారిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన భారత ప్రజల ఐక్యతను చీల్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను తిరస్కరిస్తామని, అందులో భాగంగానే ఉమ్మడి పౌర స్మృతి(యుసిసి) బిల్లును వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ విషయమై బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఇప్పటికే స్పష్టమైన ప్రకటన చేశారని చెప్పారు. మంగళవారం ఖమ్మం వీడీఓస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లాడారు. దేశాభివృద్దిని విస్మరించి ఇప్పటికే పలు రకాలుగా దేశ ప్రజల నడుమ చిచ్చు పెడుతున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం, ఉమ్మడి పౌరస్మృతి(యూనిఫామ్ సివిల్ కోడ్) పేరుతో మరోమారు దేశ ప్రజలను విభజించేందుకు కుట్రలు పన్నుతున్నదని, విభిన్నప్రాంతాలు, జాతులు, మతాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతులు కలిగి ఉన్న సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ నాయకత్వంలో యుసిసి బిల్లుపై పోరాడుతామని, మతాలకు ప్రాంతాలకు అతీతంగా, దేశ ప్రజల సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుతామని, దేశంలోని గంగ, జమునీ తహజీబ్‌ను రక్షించేందుకు శక్తివంచన లేకుండా తమ వంతు కర్తవ్యం నిర్వర్తిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కొత్త చట్టం దేశానికి మంచిది కాదని, తద్వారా పౌరుల స్వేచ్ఛకు భంగం కలుగుతుందన్నారు. బీజేపీ ప్రయత్నం ప్రజల్ని ఇబ్బందులు పెట్టేలా చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు సెక్యులర్ భావాలను గౌరవిస్తుందని, సర్వ మతాలకు, సర్వ కులాలను గౌరవిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి వదిలిన రుగ్మతలే ఈ దేశానికి ఇబ్బందిగా మారాయని, అవ్వే ఇంకా పట్టి పీడిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఎన్డీఏ చట్టాలను కాంగ్రెస్ ఎందుకు అడ్డుకోవడం లేదో చెప్పాలన్నారు.

విద్యుత్ సంస్థలు ఇచ్చే ముడుపుల కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు నిరంతర ఉచిత విద్యుత్ ఇస్తున్నారని రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలో అర్థం లేదన్నారు. ప్రభుత్వానికి విద్యుత్ ఇచ్చేవి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ సంస్థలు ఎక్కడైనా ముడుపులు ఇస్తారా? కనీసం ఈ సంగతి కూడా తెలియకుండా నువ్వు పిసిసి అధ్యక్షుడు ఎలా అయ్యావు అని విమర్శించారు.





## సీత్లా భవాని ప్రతిష్టలో పాల్గొన్న మేయర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: 32వ డివిజన్ కార్పొరేటర్ దోన్ వన్ సరస్వతి రవి నాయక్ ఆధ్వర్యంలో సీత్ల భవాని అమ్మవారి ప్రతిష్ట, 17వ డివిజన్ శివారు ప్రాంతంలో నూతనంగా సీత్ల భవాని అమ్మవారి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయకుమార్, బిఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు పాల్గొని సీత్ల భవాని మాత పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా నగర మేయర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి మన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రావాల్సి ఉండేదని, కొన్ని అనివార్య కారణాల వల్ల రాలేకపోయారని, వారి తరపున బంజారా కులస్థులకు సీత్ల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు 32వ డివిజన్ కార్పొరేటర్ దోన్ వన్ సరస్వతి రవినాయక్, 17వ డివిజన్ కార్పొరేటర్ ధనాల రాధా కొండయ్య, గజ్జల వెంకన్న, ఈశ్వర్, మాటేటి కిరణ్, కిషోర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఛైర్మన్, ఏపీ దేవాదాయ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి దేవస్థానం ఈవో రమాదేవి



భద్రాచలం, ప్రభాతవార్త : విజయవాడ నందు శ్రీతిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై.వీ. సుబ్బారెడ్డిని విజయవాడ నందు వారి నివాస గృహంలో భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన గోకులరామంనకు టీటీడీ తరుపున సహాయ సహకారాలను అందించాలని వై.వీ.సు బ్బారెడ్డిని కోరినట్లు భద్రాద్రి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి తెలిపారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారా యణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా వారిని భద్రాచలం దేవస్థానం వేదప ండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆంధ్రలోని భూములు కాపాడే విషయంలో వారికి వివరాలు సమర్పిం చినట్లు భద్రాచలం దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి తెలియజేశారు. అనంతరం విజయ వాడలోని టీటీడీ కార్యాలయంలో గల ఈఈ, డీఈలను భద్రాచలం దేవస్థానం ఈవో ఎల్.రమా దేవి మర్యాదపూర్వ కంగా కలిసి భద్రాచలంలో నిర్మాణం గావించిన టీటీడీ సత్రంలో పూర్తి స్థాయి ఫర్నిచర్ ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయా ల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారులు భవాని రామకృష్ణ, ఏ.శ్రావణ్‌కుమార్, సీసీ అనిల్‌కుమార్, సూపరిం టెండెంట్ కత్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రమాద రహిత సమాజాన్ని నిర్మిద్దాం



-మంత్రి పువ్వాడ

-ఇప్పటివరకు 352 మందికి లైసెన్స్

-ఎల్ఎల్ఆర్‌లు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి డ్రైవింగ్ రూల్స్ తెలిసి ఉండాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. వీడీఓస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదవ రోజు కొనసాగుతున్న ఉచిత లైసెన్స్ కార్యాలయంలో భాగంగా పాల్గొన్నారు. సోమవారం ఆన్లైన్ చేసుకున్న వారికి మంగళవారం లైసెన్స్(ఎల్ఎల్ఆర్) ధృవ పత్రాలను మంగళవారం పువ్వాడ అజయ్‌కుమార్ స్వయంగా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ఇటీవలే కాలంలో నగరం బాగా అభివృద్ధి చెందిన దృశ్య రోడ్లు వెడల్పు పెరిగిన దరిమిలా వాహనాలు పెరిగిపోయాయని, దానికి తోడు వాహనాల వేగం కూడా పెరిగిందన్నారు. రవాణా శాఖ గణాంకాల ప్రకారం 2014లో తెలంగాణలో 70 లక్షల వాహనాలు ఉండగా నేడు ఆ సంఖ్య 1.52 కోట్లకు చేరిందన్నారు. ఇందులో 1.11కోట్ల ద్విచక్ర వాహనాలే ఉన్నాయని, ఈ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం లేకపోలేదన్నారు. మంగళవారం 93 మందికి ఎల్ఎల్ఆర్ అందజేశామని, ఇప్పటివరకు 352 మంది ఎల్ఎల్ఆర్ లైసెన్స్ పొందారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్టిఓ కిషన్‌రావు, జిల్లా ఆర్టిఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా ఛైర్మన్ విజయ్‌కుమార్, ఎంవీఐ వరప్రసాద్, ఆర్‌జేసీ కృష్ణ, మేకల సుగుణరావు, తస్నీరు శోబారాణి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం టూ టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఇటీవల జరిగిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బదిలీలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా పిసిఆర్ నుండి ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన ఎన్.రవికుమార్ మంగళవారం ఖమ్మం టౌ టౌన్ ఎస్‌హెచ్ఓగా బాధ్యతలు స్వీకరించారు.



అనంతరం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ముఖ్యమంత్రి పదవికి పొదెం వీరయ్య అర్హుడు

టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్లం నరేష్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీలో నీతి నిజాయితీగా పనిచేసే రాజకీయంగా ఎన్నో సంవత్సరాల అనుభవం కలిగి ఉన్న ఏఐసీసీ సభ్యుడు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ముఖ్యమంత్రి పదవికి అన్ని విధాల అర్హుడని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పొదెం వీరయ్యకు కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రి పదవి ఇచ్చి అవకాశం కల్పించాలని టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్లం నరేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని నీతి నిజాయతీకి మారుపేరుగా ఉన్న భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య ములుగు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశాడని ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టినా లొంగలేదని, కాంగ్రెస్ పార్టీ కోసమే పనిచేస్తున్న నిజాయతీ గల నాయకుడు పొదెం వీరయ్య అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకోవడం ఖాయమని, తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తెగకు చెందిన అభ్యర్థికి ముఖ్యమంత్రి పదవి ఇచ్చే అవకాశం వచ్చే పొదెం వీరయ్య అన్ని విధాల అర్హుడని ఆయన అన్నారు.




## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 11 :*



ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డేగా పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన మంగళవారం భగత్‌సింగ్‌నగర్, ఫైలట్ కాలనీలో రాఫిడ్ ఫీవర్ సర్వే పరిశీలించారు. తొలుత ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సంతోషం, శ్రేయస్సు, కుటుంబ నియంత్రణ నినాదంతో ముందుకు వచ్చి జనాభ నియంత్రణ కోసం తాత్కాలిక, శాశ్వత పద్దతులు ఉపయోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిశాంత్‌రావు, సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, లింగ్యానాయక్, దయామణి, పుష్పరాణి, రాంప్రసాద్, ఉమేష్, రామాదేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## సర్ఫేస్ పంప్ ఆపరేటర్లను నియమించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 11 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గని నందు మూడు షిఫ్టుల్లో సర్ఫేస్ పంపు ఆపరేటర్లను నియమించాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన మంగళవారం కొండాపురం భూగర్భ గని సందర్శించి అక్కడ పని చేస్తున్న కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమస్యలపై చర్చించి త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు అబ్దుల్ రవూఫ్, కాపా శివాజీ, సీహెచ్‌వీ రెడ్డి, సీహెచ్ అశోక్, ఎన్.వెంకటేశ్వర్లు, లక్ష్మన్, సురేష్, ప్రసాద్, చాంద్‌పాషా, జహీర్, శివప్రసాద్, గాంధీ, హుస్సేన్‌రెడ్డి, రాజేష్, లవకుమార్, శ్రీను, రేవంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల 7లోపు వేతనాలు చెల్లించాలి

**-ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో డైరెక్టర్(పా)కు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 11 :*



ప్రతి నెల 7తేదీ లోపు సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరుతూ, ఫెనాల్టీ రద్దు చేయాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి సంస్థ డైరెక్టర్(పా) ఎన్.బలరాంను కలిసి అందజేశారు. అదేవిధంగా జీఎం(పర్సనల్) బి.హన్మంతరావు, జీఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జీఎం(ఈఅండ్ఎం) వి.సూర్యకుమార్‌లకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఎస్డీ నాసర్ పాషా, మిడిదొడ్ల నాగేశ్వరరావు, ఏ.మంగిలాల్, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మెడికల్ కాలేజీలో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానం

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 11 :*

సింగరేణి సంస్థ రామగుండం ఏరియాలో ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజీ (సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్)లో సింగరేణికి ప్రత్యేకించి 5 శాతం రిజర్వేషన్ కోటా కింద 7 సీట్లు పొందడం కోసం సింగరేణి ఉద్యోగులు, అధికారుల పిల్లలు ఈ నెల 14 తేదీలోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు సమర్పించాలని సింగరేణి సంస్థ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపిందని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 4న సింగరేణి పిల్లలకు రామగుండం మెడికల్ కాలేజీలో 5శాతం సీట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.75 విడుదల చేసిందన్నారు. ఈ సీట్లను జాతీయ స్థాయి నీట్ పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఎంపిక చేస్తారని, ధరఖాస్తులు చేసుకున్న వారిలో అత్యుత్తమ ర్యాంకుతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ వర్తింపజేస్తూ కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్స్ వారు సీట్లు కేటాయిస్తారని ఆయన తెలిపారు. తగిన



అర్హతలు కలిగి ఈ సీట్ల కోసం ధరఖాస్తుల చేయదలచిన వారు మణుగూరు ఏరియా సింగరేణి ఉద్యోగుల పిల్లలు, వారి తల్లి, తండ్రి పని చేస్తున్న గని, విభాగం అధిపతుల నుంచి నిర్ధేశించిన నమూనాలో ధృవీకరణ పత్రాలు తీసుకుని ఈ నెల 14 లోపు ధరఖాస్తు జనరల్ మేనేజర్(హెచ్‌ఆర్‌డీ) కార్పోరేట్ కార్యాలయంల కొత్తగూడెం వారికి అందజేయాలని అన్నారు. ఈ అవకాశం సింగరేణి ఉద్యోగులు, అధికారుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ‘భోజనం’ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ కరకగూడెం మండల కార్యదర్శి కొమరం కాంతారావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో టోకెన్ సమ్మె నిర్వహించారు. ఆ సమ్మె శిబిరం కాంతారావు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు 3000 రూపాయలు జీతం ఇస్తామని జీవో విడుదల చేశారని అది ఇంతవరకు జమ కాలేదని అన్నారు. కార్మికులు ఆకలితో అలమటిస్తుంటే. పెండిగ్ బిల్లులు ఇవ్వకుండా పెంచిన జీతాలు ఇవ్వకుండా, కొత్తగా అమలు చేయాలని చెప్పటం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. పెండిగ్ బిల్లులు విడుదల చేసి పెంచిన ధరలకు అనుగునంగా మెస్ చార్జీలు పెంచి, ప్రభుత్వమే టెండర్ విదానం ద్వారా కోడిగుడ్లను యూనిఫామ్, వంట పాత్రలు ప్రభుత్వం సరఫరా చేయాలని. డిమాండ్ చేశారు. గొగ్గలి భద్ర, కాలం వెంకటనర్సమ్మ, తాటి లక్ష్మి, గొంది ఈశ్వరి, బోండ్ల రమాదేవి, ఢిల్లి లక్ష్మీబాయి, తధితరులు పాల్గొన్నారు.

## లో ఓల్టేజ్ సమస్యను తీర్చేందుకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

*అశ్వాపురం,జులై11,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మొండికుంట పెట్రోల్ బంక్ ప్రాంతంలోని ప్రజలు లో ఓల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గతనెల సర్పంచ్ మర్రి మల్లారెడ్డి విద్యుత్‌శాఖ డీఈ దృష్టికి తీసుకెళ్ళగా, స్పందించిన డీఈ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేయగా, మంగళవారం విద్యుత్‌సిబ్బంది ట్రాన్స్ ఫార్మర్ బిగించారు. దీంతో లో ఓల్టేజ్ సమస్యతీరిన ఆ ప్రాంతవాసులు, సర్పంచ్ విద్యుత్‌శాఖ అధికారులకుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, లైన్ ఇన్స్ పెక్టర్ కోటేశ్వరరావు, జెఎల్ఎం సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజీ కొత్తూరులో ముమ్మరంగా పారిశుధ్యపనులు

*అశ్వాపురం,జులై11,ప్రభాతవార్త.*



మొండికుంట పంచాయతీలోని బీజీ కొత్తూరులో మంగళవారం సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్య క్రమాలు ప్రారంభించారు. ఈ కార ్యక్రమంలో కచ్చా డ్రైన్‌లు శుభ్ర పరచుట, మురుగునీరు నిల్వ వుండకుండా డ్రైనేజీలు బాగుచేయడం, పిచ్చి మొక్కలను తొలగించడం వంటి పనులను చేపట్టనున్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు రోగాల బారిన పడకుండా వుండేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు కొల్లు ఉప్పల్‌రెడ్డి, తెల్లం లక్ష్మీశాంత గ్రామస్తులు మారాసు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆద్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న మెకానిక్ నాగవెల్లి అనంతచారి కుటుంబానికి మంగళవారం రూ. 18 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గెద్దెడ రాము, పట్టణ అధ్యక్షుడు కొండబత్తుల శంకర్ ఆద్వర్యంలో నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయంను అందించారు.

# న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**-పారిశుద్ధ్య, మధ్యాహ్నం భోజనం వర్కర్ల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే పాయం మద్దతు**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 11 :*



మధ్యాహ్నం భోజనం పథకం, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు, మధ్యాహ్నం భోజనం కార్మికుల సమ్మె శిబిరాలను సందర్శించి తమ పార్టీ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్నం భోజనం కార్మికుల తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె నిర్వహిస్తున్నారని వారి డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైస్ ఎంపీపీ కేవీ రావు, పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్య, తరుణ్‌రెడ్డి, వీరంకి వెంకట్రావ్, పీరినాకి నవీన్, టీవీ సుబ్బారెడ్డి, మాదాడి రాజేష్, పాతూరి వెంకన్న, మైబూబ్ పాషా, బల్లెం సురేష్, చింతల కృష్ణ, రాజేంద్రప్రసాద్, రామకృష్ణ, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగుదారులందరికీ పట్టాలివ్వాలి

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*
ఏజెన్సీ ప్రాంతంలో అనేక ఏళ్లుగా పోడు భూమి సాగు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారటీ సాగుదారులందరికీ అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని, దళిత, గిరిజనులకు మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని, ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షలు మంజూరి చేయాలని, దళితబంధు లాగే ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కుటుంబానికి రూ.5 లక్షలు చొప్పున ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొందరు స్వార్థపరులు, పెత్తందారులు, అధికార పార్టీ ముసుగులో



ఉంటూనే పోడు పట్టాల పేరుతో కులాల మధ్య వైరుధ్యాలను సృష్టించి తమ పబ్బం గడుపుకోవడం కోసం ప్రజలు ఐక్యతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అటువంటి వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. ముందుగా కోర్టు ఏరియా నుంచి ప్రదర్శనగా బయలుదేరి గోవింద్‌సెంటర్, కొత్తబస్టాండ్, ఆంబజార్, జగదాంబసెంటర్, ప్రభుత్వ ఆస్పత్రి మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని కార్యాలయ స్పందికి వ్యక్తిగత దరఖాస్తులతో పాటు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నార్త్-ఈస్ట్ తెలంగాణ రీజినల్ కమిటీ నాయకుడు ఎం.యాకన్న, డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, మహబూబాబాద్ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, పొడుగు నర్సింహారావు, సువర్ణపాక నాగేశ్వరరావు, చింత ఉదయ్, కె.వెంకటేశ్వర్లు, ఎట్టి నరసింహారావు, తోడేటి నాగేశ్వరరావు, చింతా నరసింహారావు, పూనెం కోటయ్య, బి.మంగ్య, సర్పంచులు మోకాళ్ల కృష్ణ, చింత రజిత, వాంకుడోత్ సరోజిని, వాంకుడోత్ శ్రీను, నాయకులు కోటమ్మ, రామచంద్రు, ధర్మపురి శ్రీను, వేంపల్లి వెంకటేశ్వర్లు మంగీలాల్ పాల్గొన్నారు.




## పర్సనల్ విభాగ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సింగరేణిలోని అన్ని ఏరియాల పర్సనల్ విభాగ అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనరల్ మేనేజర్ (వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ) కె.బసవయ్య, జనరల్ మేనేజర్ (ఐఆర్‌అండ్ పీఎం) బి.హనుమంతరావులు ఏరియాల పర్సనల్ విభాగాల అధిపతులు, అధికారులతో వివిధ గనుల సంక్షేమాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఏరియాల వారీగా పారిశ్రామిక సంబంధాలు, క్రమశిక్షణ చర్యలు, ఎంక్వైరీలు, పదోన్నతులు, క్యాంటీన్ల తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి సంబంధిత సమస్యలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో డీవైపీఎంలు జి.శ్రీహరి, పి.కృష్ణ, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్‌లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వ నిర్లక్ష్య వీడాలి

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న సమ్మె ఉద్యమంపై రాష్ట్ర ప్రభుత్వ నిరలక్ష్యం వీడాలని ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్ తెలిపారు. డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ చేపట్టిన నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ డివిజన్ సమితి పక్షాన సంఘీభావం ప్రకటించారు. ఆరు రోజులుగా సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం సమ్మె నివారణ చర్యలు చేపట్టక పోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. చర్చలకు ఆహ్వానించి డిమాండ్లు పరిష్కరించాల్సిన ప్రభుతవం మొండిగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కనీస వేతనాలు, చట్టబద్ధ హక్కులు, పని భద్రత వంటి న్యాయమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో ఏఐటీయూసీ పక్షాన పంచాయతీ కార్మికులసమ్మెకు తమ మద్దతుతో పాటు ప్రత్యక్ష పోరాటాలు నిర్మించి సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కనీస వేతనం రూ.26,500 ఇవ్వాలని, 51 జీవో నెంబర్ మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




*గుండాల, జులై 11 ప్రభాతవార్త :*
మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పలు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని అందజేసారు. మండల కేంద్రంలో కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన 2 వేల ఏరియల్స్‌తో సహా పెండింగ్‌లో ఉన్న బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఎన్నో యేళ్ళుగా పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేయాలని సకాలంలో బిల్లులు రాక అప్పుల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో వంట బంద్‌పెట్టి నేటి నుండి టోకెన్ సమ్మెను చేస్తున్నారని ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని లేని యెడల నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ అధ్యక్షులు కాంతారావు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచరా..?




*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*
మంత్రులు, ఎమ్మెల్యేల వేతనాలు లక్షలకు లక్షలు పెంచి వీధులు, డ్రైనేజీలు శుభ్రం చేసే కార్మికుల వేతనాలు ఎందుకు పెంచరని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు కొక్కు సారంగపాణి, షేక్ యాకూబ్‌షావలి, బానోత్ రామ్‌సింగ్, సిఐటీయూ ఇల్లెందు డివిజన్ కన్వీనర్ ఎస్ఏ నబిలు ప్రశ్నించారు. మంగళవారం ఇల్లెందు ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు సంఘీభావం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించి బస్టాండ్‌సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బాలు, టీపీటీఎఫ్ నాయకులు శివ, శ్రీను, ప్రేమ్‌సింగ్, భాగ్యరావు, పీఆర్‌టీయూ గుండాల మండల నాయకులు ఎం.బాలాజి, సర్పంచి ఏపె వెంకన్నలు సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమానికి తొగర సామేలు అధ్యక్షత వహించగా, నాయకులు తోడేటి నాగేశ్వరరావు, ఎల్ రవి, రామిశెట్టి నరసింహారావు, రామల్ల మోహన్‌రావు, భూక్య లక్ష్మణ్, కారంగుల కిరణ్, బానోత్ కిశోర్, భూక్య తిరుపతి, ఎలక రాధాకృష్ణ, ఎగ్గి విజయ్‌కుమార్, రామకృష్ణ, కుంజ శ్రీను, పడిగ కోటి, చింతల భాగ్యమ్మ, ఈసం అరుణ, కమల పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



*మహబూబాబాద్ రూరల్, జూలై11, ప్రభాతవార్త*
గత అనేక సంవత్సరాలుగా గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ.. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించాలన్నారు. వ్యక్తిగత భీమా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, సుధాకర్, అశోక్, వీరన్న, విజయ్, వీరేందర్, వెంకన్న, మునేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి



*బయ్యారం, జూలై11, ప్రభాతవార్త*
గ్రామపంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగభద్రత కల్పించాలని ఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎస్.కె మదార్ డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. న్యాయమైన డిమాండ్‌ల పరిష్కార సాధన కోసం గత ఆరు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే రాష్ట్రప్రభుత్వం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తుందని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం జోక్యం చేసుకొని గ్రామపంచాయతీ కార్మికులను చర్చలకు ఆహ్వానించి వారి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల్, బాలు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 10 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే టోకెన్ సమ్మెలో భాగంగా బుధవారం చలో కలెక్టరేట్‌కు పిలుపునిచ్చారు. రెండో రోజు ఇల్లెందులోని ఎంఈవో కార్యాలయం ముందు టెంట్ వేసుకొని సమ్మె చేస్తున్న శిబిరాన్ని సీఐటీయూ జిల్లాసహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రూ.2 వేలు ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, గుడ్లకు అధనపు బడ్జెట్ కేటాయించాలని, సబ్సిడీపై గ్యాస్ ఇవ్వాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అక్రమ తొలగింపులు, రాజకీయ వేదింపులు ఆపాలని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ, ఐడీ కార్డు, రెండు జతల దుస్తులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వం పాఠశాలల్లో వంట బంద్ పెట్టి టోకెన్ సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్యల పరిష్కారానికి మార్గం చూపకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఆలేటి కిరణ్‌కుమార్, కనకయ్య, కుమారి, సరిత, మాధవి, యాదమ్మ, లక్ష్మి, భద్రమ్మ, వసంత, స్వరూప, జయ, సంధ్యలు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి భూముల సర్వే పూర్తి
## ఆలయానికి భూములను హద్దులతో అప్పగించిన దేవాదాయశాఖ అధికారులు



దమ్మపేటరూరల్,జులై 11 (ప్రభాతవార్త :

తరాలు మారినా పరిష్కారం గాని దేవాలయ భూముల సమస్యను అతి సునాయాసనంగా పరిష్కరించగలిగిన శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు కు దేవాదాయ శాఖ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఎంతో రుణపడి ఉంటారని ఆలయకమిటీ చైర్మన్ పసుమర్తి వీరేశ్వరరావు అన్నారు. ఎట్టకేలకు మంగళవారం వేణుగోపాల స్వామి ఆలయభూముల సర్వే పూర్తయింది. ఆలయానికి చెందిన భూములు ఎక్కడ ఉన్నాయో, దేవాదాయ శాఖ అధికారుల ద్వారా డిజిటల్ సర్వే జరిపి గ్రామస్తుల సమక్షంలో ఆలయకమిటీకి సరిహద్దులతో సహా అప్పగించారు. నేటి నుండి వేలంపాటలో ఎవరైతే పాటదారుడు సంవత్సరం ఒక్కింటికి లక్షా 96 వేలరూపాయలకు పాట దక్కించుకున్నారో వారు ఇట్టి భూములపై కౌలు సాగు హక్కును కలిగి ఉంటారని దేవాదాయశాఖ అధికారి సూర్య ప్రకాశరావు తెలిపారు. ఆక్రమణ దారులు వారంతట వారే సానుకూలంగా స్పందించారని, తమకు పూర్వీకుల నుండి వంశపారం పర్యంగా సంతరించుచున్నందున సాగు చేసుకుంటున్నట్లు తెలిపారన్నారు. ఉదయం 10 గంటలకు మొదలేసిన సర్వే మధ్యాహ్నం 2 గంటల వరకు పూర్తి చేశారు. దీంతో స్థానికులలో హర్షాతిరేకాలు వెల్లివిరిశాయి. ఆలయభూముల సర్వే ప్రక్రియ ప్రారంభం అయ్యిందని తెలవగానేస్థానికులలో కొందరికి ఉత్కంఠ మొదలైంది. ఎవరెవరి భూములలో ఎంతెంత భూమి ఇవ్వాల్సి ఉంటుందోనని నిరాశా నిస్పృహలకు లోనయ్యారు. సర్వే నంబర్లను వార్త దిన పత్రికలో ప్రకటించిన తర్వాత కాస్తంత ఊపిరి పీల్చుఉన్నారు. .

### ఆలయభూముల వాస్తవంగా ఇవేనా...? లేక మతలబులు చేశారా...?:.

సర్వేనంబర్ల ప్రకారంగా డిజిటల్ సర్వే చేసినాగానీ కొందరిలో అనుమానాలు మాత్రం తీరలేదు. వాస్తవంగా సోమవారం జరగాల్సిన సర్వే మంగళవారం నాటికి వాయిదా పడింది. సోమవారం చేరుకున్న దేవాదాయశాఖ అధికారులు నేరుగా ఆలయకమిటీ సభ్యులను తీసుకొని తహశీల్దార్ కార్యాలయానికి కొన్ని రికార్డులను సేకరించడానికి వెళ్ళారు. అక్కడ కొన్ని రికార్డుల ద్వారా ఆధారాలను సేకరించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే అసలు సర్వేనంబర్లు ఇవేనా....? లేక విలువైన భూములలో ఉన్న సర్వేనంబర్లను మార్చి, ఈ భూముల సర్వేనంబర్లను ఏమైనా తారుమారు చేసి ఎవరికైనా పరోపకారంగా సహకరించారా...? అనే అనుమానాలు కొందరిలో తలెత్తాయి. రెవెన్యూలో ఒక నక్షా ఉంటుంది. దానిని మార్చడం ఎవరిచేతిలో ఉండదు. నక్షా ప్రకారంగానే సర్వే జరిపాము. ఇప్పటివరకు ఆక్రమణలో ఉన్న వారిని ఫోన్ ద్వారా సంప్రదిస్తే వారికి ఎటువంటి అభ్యంతరం లేదని తెలపడంతో అంతా సామరస్యంగా ముగిసిందని సర్వే అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి సూర్యప్రకాశరావు, జిల్లా ఎండోమెంట్ ఇనస్పెక్టర్ బేల్‌సింగ్ ,జోనల్ సర్వేయర్ అనిల్‌కుమార్, చిలకలగండి ఆలయ సిబ్బంది ప్రసాద్, వేంసూర్ ఆలయ సిబ్బంది వెంకటేశ్వరరావు,అన్నపురెడ్డిపల్లి ఆలయసిబ్బంది సంపత్ ,స్థానికులు దమ్మపేట ఉపసర్పంచ్ దారా యుగంధర్, దారా రమేష్, గోపిశాస్త్రి, పసుమర్తి సత్యనారాయణ, పందూరి వీరబాబు, చిన్నశెట్టి చిట్టిబాబు,యుగంధర్,శీమకుర్తి సుబ్బారావు,చక్రాల మల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

అశ్వారావుపేట రూరల్, జులై 11 (ప్రభాతవార్త:

నేడు(బుధవారం) మండల పరిషత్ కార్యాలయ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి అధ్యక్షతన మధ్యాహ్నం 2గంటలకు జరిగే ఈ సర్వ సభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సభ్యులు హాజరు కావాలని కోరారు.

## వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి

కామేపల్లి, జులై 11 (ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజనం వర్కర్లు మంగళవారంపెండింగ్‌లో ఉన్నటువంటి బిల్లులను వెంటనే విడుదల చేయాలని,కనీస వేతనంగా రూ.15,500లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.అనంతరం తహశీల్దార్ కోట రవికుమార్,ఎంపిడిఓ కె.విజయభాస్కర్‌రెడ్డికి మెమోరాండంను సమర్పించారు.ఈ కార్యక్రమంలో దుగ్గి కృష్ణ, ఉప్పుతల వెంకన్న, ఎన్‌వి రాకేష్, ఉప్పరి సూర్యనారాయణ, అంబటి శ్రీనివాస్‌రెడ్డి, జయమ్మ,బుచ్చమ్మ, ద్వాలి,నిర్మల,వెంకటలక్ష్మీ, పాల్గొన్నారు.

## 6వ రోజుకు చేరిన జిపి కార్మికుల సమ్మె



అశ్వారావుపేట రూరల్, జులై 11 (ప్రభాతవార్త:

రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మె 6వ రోజుకు చేరింది. పంచాయతీ కార్మికులు స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో చేపట్టిన సమ్మె శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామిదొర సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ కార్మికులను గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ప్రమాదశాత్తు కార్మికుడు మరణిస్తే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, 8గంటల పని దినాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు టిడిపి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు నార్లపాటి శ్రీనివాసరావు, అంకోలు వెంకటేశ్వరావు, సురేష్, పంచాయతీ కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



అశ్వారావుపేట రూరల్, జులై 11 (ప్రభాతవార్త:

మధ్యాహ్నభోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మధ్యాహ్నభోజన కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 2వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు వండి పెడుతున్న మధ్యాహ్నభోజన కార్మికులకు పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని కోరారు. వంట కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి విద్యార్థులకు మెనూ చార్జీలు రూ.25 పెంచాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యామిని, నాగదుర్గ, సీత, చిలకమ్మ, విజయ కుమారి, మురళి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ భూమికి,ధర్మసత్రానికి ఏ సంబంధం లేదు



దమ్మపేటరూరల్,జులై 11 (ప్రభాతవార్త :

స్థానిక దమ్మపేట శివాలయానికి చెందిన 14 కుంటల భూమిని కూడా ఎండోమెంట్ అధికారుల సమక్షంలో మంగళవారం సర్వేజరిపారు. ఆలయకమిటీ చైర్మన్ దారా రమేష్ ఆధ్వర్యంలో శివాలయ భూమిని డిజిటల్ సర్వే చేయగా శివాలయ ప్రాంగణం వరకు 14 కుంటల భూమి సరిపడగా ఉందని అధికారులు తెలిపారు. కాగా ఎప్పటినుండో అక్కడ ధర్మదాతలు నిర్మించిన ధర్మసత్రం మాత్రం శివాలయ భూములకు చెందినది కాదని అధికారులు తేల్చేశారు. దీంతో అట్టి సత్రంలో ఉన్న శివాలయ పూర్వపు ఆచార్యులు సూర్యనారాయణ శాస్త్రి కుమారుడు చామర్తి గోపిశాస్త్రి స్పందించారు. ఇదే శివాలయంలో తన తండ్రి,తాతలు ఆలయ అర్చకత్వం చేశారని తరతరాలుగా వందల సంవత్సరాలపాటు శివాలయానికి అర్చకత్వం చేశామని, ధర్మసత్రంలో నివాసం ఉంటున్న సమయంలో తనపై కొందరు ఔత్సాహిక ధర్మకర్తలు బురదజల్లే ప్రయత్నం చేసి తనను మానసికంగా ఇబ్బందులు పెట్టారని ఆరోపించారు. వాస్తవంగా తానున్న నివాసం శివాలయానికి చెందినది కాదని పలుమార్లు చెప్పినప్పటికీ వినకుండా తనను అవమానించారని ఆవేదన చెందారు. లెక్కల ప్రకారంగా చూస్తే దేవాదాయ శాఖ అధికారులే నేరుగా వచ్చి సర్వే జరపడంతో నిజం తేలిందని, ఎప్పుడైనా ధర్మకర్తలు అనేవారు శాశ్వతంకాదని, వాస్తవం మాత్రమే నిజమని అన్నారు. కార్యక్రమంలో స్థానికులు చక్రాల మల్లేశ్వరరావు,పానుగంటి చిట్టిబాబు,చిన్నంశెట్టి చిట్టిబాబు తదితరులు ఉన్నారు.




## జెడ్పిటీసీ ఇంటిని ముట్టడించిన జీపీ కార్మికులు



దమ్మపేట ఏజెన్సీ, జులై 11, (ప్రభాతవార్త:

గత కొన్ని పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వర్‌రావు ఇంటిని ముట్టడించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు యార్లగడ్డ భాస్కర్‌రావు, తంగెళ్లమూడి శివకృష్ణ లు మాట్లాడుతూ గత 6 రోజులుగా పంచాయతీ కార్మికులు వారి హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని, వీరి సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని జెడ్పిటీసీకి వినతిపత్రం అందజేయడం జరిగింది. అలాగే పంచాయతీ కార్మికులను ప్రభుత్వం గుర్తించాలని, ప్రైవేటు కూలీలను పెట్టుకొని వారికి రోజుకు రూ. 700 చెల్లిస్తామని మాయ మాటలు చెప్పి వారిని ప్రోత్సహిస్తున్నారని, కార్మికులకు, రోజువారి కూలీలకు మధ్య గొడవలు జరిగితే పంచాయతీ కార్యదర్శిదే బాధ్యత అన్నారు. శాంతి యుతంగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులను రెచ్చగొట్టవద్దని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెంకి ప్రభాకర్, మహేష్, గూడ వెంకటేశ్వర్‌రావు, గొర్రెపాటి బసవయ్య, రాంబాబు, అన్నవరం, నాగార్జున, సుంకపాక ధర్మ, జయలక్ష్మీ, యశోద, జ్యోతి అన్ని గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మంత్రి అజయ్‌ను కలిసి పామాయిల్ రైతులు

దమ్మపేట ఏజెన్సీ, జులై 11, (ప్రభాతవార్త:



రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ను ఆయిల్‌ఫామ్ రైతులు మంగళవారం కలిశారు. మంత్రి అజయ్ కుమార్‌తో పామాయిల్ రైతులు మాట్లాడుతూ పామాయిల్ ధర 50 శాతం పైగా రేటు తగ్గిందని, పామాయిల్ రైతులకు కనీస మద్దతు ధర అందే విధంగా చూడాలని కోరారు. లేదంటే పామాయిల్ రైతులు నష్టపోవాల్సి వస్తుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి పువ్వాడ సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, కొక్కిర పుల్లయ్య, పగడాల రాంబాబు, పామాయిల్ రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ




దమ్మపేట, జులై 11 (ప్రభాతవార్త:

మండల పరిధిలోని గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా జనాభా పెరుగుదల వలన కలిగే సమస్యలు, నష్టాల గురించి అవగాహన కల్పిస్తూ జనాభా నియంత్రణకు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను ప్ల కార్డులతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జి కృష్ణారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ బద్దంగా సీత్లాపండుగ వేడుకలు

## -బోనమెత్తిన మహిళా సర్పంచ్‌లు

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 11

తెలంగాణ రాష్ట్రంలో బంజారా బిడ్డలు ఎంతో వైభవంగా జరుపుకునే సీత్లా పండుగ వేడుకలను సింగరేణి మండల పరిధిలోని వెంకటియాతండా, కారేపలి , బాగ్యనగర్‌తండా, తొడిదల గూడెం, గేటు కారేపల్లి,గ్రామాలతోపాటు పలు పంచాయతీలలో బంజారాలు సాంప్రదాయ బద్దంగా మంగళవారం నిర్వహించారు. ప్రతి ఏడాది జూలై నెల ఆషాడమాసంలో మొదటివారం రెండో మంగళవారాల్లో లంబాడా



గిరిజనులు సాంప్రదాయబద్దంగా మండల కేంద్రంతోపాటు గిరిజన తండాలలో అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆచారంగా వస్తుంది.



ప్రధానంగా పశువులకు రోగాలు రాకుండా ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని వేడుకుంటూ శీత్లాభవాని మాతకు పూజలు నిర్వహించటంతోపాటు తండా పొలిమేర చెరువు గట్ల మధ్య ఒక చెట్టు కింద ఏడుగురు దేవతలను ఉంచుతారు దేవతలకు ఎదురుగా లుంకిడియా ప్రతిమను ప్రతిష్టిస్తారు పెళ్లికాని ఆడపిల్లలు జొన్నలు, పప్పు, శనగ దాన్యాలను నానబెట్టి గుగ్గిళ్లుగా వండి దేవతలకు నైవేద్యం



సమర్పించటం ఆనవాయితీగా వస్తుంది. అదేవిధంగా భోనంతోపాటు పసుపు కుంకుమనీళ్లతో యువతులు మహిళలు సామూహికంగా బయల్దేరి నృత్యాలు చేస్తూ శీత్లా భవాని దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిసా ్తరు ఈ సందర్భంగా దేవతలకు జంతుబలులు ఇచ్చి పంటలు సమృద్ధిగా పండాలని దేవతలను వేడుకుంటారు ఈ



కార్యక్రమాలలో బాగ్యనగర్ తండా సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్, కారేపల్లిలో రాములునాయక్, తొడిదల గూడెం సర్పంచ్ బానోతు కుమార్, గేటుకారేపల్లి సర ్పంచ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిదులు, గ్రామపెద ్దలు, బారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## భోజన కార్మికులకు బిల్లులు వెంటనే చెల్లించాలి

వైరా,జులై11,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపధకం వర్కర్లకు బిల్లులు వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వరనయంలో మండల విద్యాశాఖ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజనం కార్మికులు ధర్నా చేపట్టారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోతే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పధకాన్ని నిలిపివేయడంతో విద్యార్థులు ఇంటి నుంచి బాక్సులు తెచ్చుకొని భోజనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం తయారు చేసే కార్మికులకు గత 8 నెలలుగా బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతునాననరని అన్నారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన బిల్లులు ఇవ్వకపోవడంతో అప్పులు చేసి వడ్డీలు కట్టలేక ఇబ్బందులు గురి అవుతునాననరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకొని మధ్యాహ్న భోజన పథకానికి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు పాఠశాలల్లో వంటలు నిలిపివేయడంతో విద్యార్థులు తమ ఇంటి వద్ద నుండి బాక్సులు తెచ్చుకొని భోజనాలు చేశారని , హాస్టల్ విద్యార్థులు కిలోమీటర్ దూరం నడిచి వెళ్లి హాస్టల్‌లో భోజనం చేశారని, దీంతో హాస్టల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు.

## వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు



వైరా,జులై11,ప్రభాతవార్త:

ప్రపంచ జనాభా దినోత్సవంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని వారిలోచైతాన్యన్ని నింపాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల యందు వ్యాసరచన పోటీలు వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక పాఠశాల నందు వ్యాసరచన పోటీలు అనంతరం జరిగిన బహుమతి ప్రధాన కార్యనకమంలో ప్రధానోపాధ్యాయులు టీచర్లు, లయన్స్ సభ్యులు, బాధ్యులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తమ యొక్క తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులు గమనించి కష్టపడి గురువులు చెప్పే మాటలు విని ఉన్నత స్థానానికి చేరుకోవాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొని రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్‌రావు, నాగేశ్వరరావు, క్లబ్ కార్యదర్శి, కోశాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతకుమారి, ఉపాధ్యాయురాలు సరస్వతి, నాగమణి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ 5వ వార్డులో డ్రైడే



వైరా,జులై11,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. పలు ఇళ్ళలో నీటి నిల్వలను మున్సిపాలిటీ సిబ్బంది తొలగించారు. వర్షాకాలంలో శుక్రవారం, మంగళవారం డ్రైడేను నిర్వహిస్తున్న సిబ్బందిని వార్డు ప్రజలు అభినందించారు. ప్రతి శుక్రవారం మంగళవారం వార్డు కౌన్సిలర్ సునీత ప్రసాద్ చొరవతో నిర్వహించడం పట్ల వారు మున్సిపాలిటీకి కౌన్సిలర్‌లకు పలువురు మహిళలు అభినందనలు తెలియజేశారు. వర్షాకాలం వెళ్లేంత వరకు వార్డులో డ్రైడే నిర్వహించాలని మున్సిపాలిటీ సిబ్బందిని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది ఆర్పి నాగమణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహణ

## యువత మత్తుకు బానిస కావద్దు: ఏసిపి రెహమాన్



వైరా,జులై11,ప్రభాతవార్త:

శాంతినగర్ ఎస్టీ కాలనీలో సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఏసిపి రెహమాన్ ప్రజలతో మాట్లాడుతూ ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించిన వారు ఎక్కడైనా నివాసం ఉంటున్నటున్నట్లు తెలిసినా పోలీసులకు వెంటనే తెలియజేయాలన్నారు. గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, మద్యం తాగి వాహనాలు అతివేగంగా నడపవద్దని కోరారు. వీటివలన కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా ఉంటుందన్నారు. వాహనాలు నడిపేవారరు అన్ని ధృవపత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. సరైన పత్రాలులేని 10 బైకులు, 2ఆటోలు, 1 బొలేరో వాహనంతో పాటు బెల్టు షాపులో రూ.5వేలు విలువ చేసే మద్యం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.




## తెలంగాణాలో కాంగ్రెస్‌దే ప్రభుత్వం



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 11

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజలకు భ్రమలు తొలగిపోయాయని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ఏర్పడుతుందని టిపిసిసి ఉపాధ్యక్షులు దారావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిదిలోని ఉసిరికాయలపల్లిలో మంగళవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. రైతులకు ఉచిత విదు ్యత్ ప్రవేశపెట్టింది కాంగ్రెసేనని ఆ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ గమనించాలన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రదానమంత్రి అవుతారని ప్రతి కార్యకర్త పార్టీ గెలుపుకోసం కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్టం ఏర్పడటానికి కాంగ్రెస్ పార్ట్ తీసుకున్న నిర్ణయమే నేటి తెలంగాణ అని అన్నారు. రైతుల సమస్యలు ఋణమాఫీ రెండు లక్షలు అందించేది కాంగ్రెస్‌పార్టీయేనని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, గుండ్ల జగన్నాధం, గమిడి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమన్న బిఆర్ఎస్

## -దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 11

తెలంగాణ రాష్ట్ర కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో ఉచిత విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యల పట్ల మండల బిఆర్ఎస్ ఆద్వర్యంలో సింగరేణి మండలం మాణిక్యారంలో రేవంత్‌రెడ్డి దిష్టిబోమ్మ దగ్గంచేసి నిరసన వ్యక్తం చేసారు. 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కెసిఆర్ వంటి గొప్ప నాయకుడు తెలంగాణకు అవసరమని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, రైతుబంధు కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావు. ఎంపిటిసి శివరాత్రి పార్వతి అచ్చయ్య, సర ్పంచ్‌ల సంఘం అధ్యక్షులు భూక్యా రంగారావు, బత్తుల శ్రీనివాసరావు, ఈదర కోటేశ్వరరావు, అజ్మీర శ్రీనివాస్, వేలాద్రి, అరెం రమేష్, , వెంకన్న, మోకాళ్ల నిర్మల, రామారావు, శ్రీను, సీతయ్య, చంటి, వెంకన ్న, రాములు, కృష్ణయ్య, రామ్మూర్తి, వినోద్, దేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు పంచాయతీ సిబ్బంది వినతి

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 11

గ్రామ పంచాయతీ సిబ్బంది ర్యాలీగా తరలివచ్చి ప్రధాన రహదారి మార్గంలో గల అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిప త్రం అందజేసారు. పంచాయతీ సిబ్బంది, జెఏసి ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయం నుండి బారీ ర్యాలీగా తరలివచ్చి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్బంగా నేతలు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కె నరేంద్ర, మేదర మంగతాయి, నరసమ్మ, స్వరూప, విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ళ కోసం అలమటిస్తున్న రైతన్నలు

**కల్లూరు, జులై 11, ప్రభాతవార్త**

ముందస్తు వ్యవసాయం చేయకపోవడంతో పంట కాలం ఆలస్యం కావడంతో రైతులు పండించిన పంటను కొనుగోలు చేయటంలో ప్రభుత్వానికి కొన్ని అవాంతరాలతో కూడిన ఇబ్బంది కలుగుతుందని ముందస్తు వ్యవసాయాన్ని కొనసాగించాలని స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు రైతులను ప్రోత్సహిసూస్త పలు కార్యక్రమాల్లో ప్రస్తావించారు. స్థానిక నాయకులు, అధికారుల సలహా మేరకు వాతావరణం అనుకూలించిన, అనుకూలించకపోయినా ముందస్తు వ్యవసాయాన్ని ప్రారంభిస్తూ ఇప్పటికే విత్తనాలను వెదజల్లి వర్షాల కోసం ఆకాశం వైపు రైతన్నలు ఎదురుచూస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా సకాలంలో వర్షాలు పడకపోవడం వలన ఇప్పటికే వెదజల్లిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. ఈ తరుణంలో స్థానికంగా ఉన్న చెరువులలో నీళ్ళు నిలబడే పరిస్థితి లేకపోయిన సంఘటన పుల్లయ్య బంజర్ గ్రామపంచాయితీలోని సంగారెడ్డి చెరువులోని నీళ్ళ పరిస్థితి. నీళ్ళ కోసం అలమటిస్తున్న రైతన్నల ధీనస్థితి. వివరాల్లోకి వెళితే.. రైతులు చెప్పిన సమాచారం ప్రకారం.. 118 ఎకరాల విస్తీర్ణం గల సంగారెడ్డి చెరువు క్రింద 654.38 ఎకరాల ఆయకట్టు ఉందని తెలిపారు. కానీ చెరువుకి సరైన తూము నిర్మాణాలు, అలుగు నిర్మాణాలు సక్రమంగా లేకపోవడంతో చెరువుకి అక్కడక్కడ గండి పడటంతో ఆయకట్టు రైతులకు నీళ్ళు సరిపోయే పరిస్థితి లేదు. ఇప్పటికే సంగారెడ్డి చెరువు ఆక్రమణకు గురైందనే ఆరోపణలతో 2016 నుండి గ్రామస్థులకు, ఆయకట్టు రైతులకు, మునక పట్టాదారులకు తరచూ వివాదం కొనసాగుతుంది. అనేక వివాదాల మధ్య సంగారెడ్డి చెరువు సమస్యాత్మకంగానే ఉంది. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కావడంతో ఆయకట్టు రైతులకు వ్యవసాయానికి ఖచ్చితంగా సంగారెడ్డి చెరువు నుండి నీళ్ళ అవసరమై ఉన్నది. సంగారెడ్డి చెరువు 1600 మీటర్ల పొడవుగల కట్ట, 80 మీటర్ల అలుగు, రెండు తూములతో దాదాపు 118 ఎకరాల విస్తీర్ణం గల చెరువు క్రింద 654.38 ఎకరాల ఆయకట్టు ఉందని, దాదాపు 670 మంది రైతులు సంగారెడ్డి చెరువుపై ఆధారపడి వ్యవసాయం కొనసాగిస్తున్నారని రైతలు తెలిపారు. ఉద్దేశపూర్వకంగా కొంత మంది మునక పట్టాదారులు కోర్టులో వేసిన పిటీషన్‌తో



చెరువు అలుగు నిర్మాణానకిఇ గాని తూముల మరమ్మత్తులకు గాని, చెరువును పునరుద్ధరించే మిషన్ కాకతీయ పథకాలకు నోచుకోక రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు సక్రమంగా నీళ్ళు అందకపోతే రైతులు వేసి పంటలను నష్టపోతారని, తక్షణమే చెరువుకు కట్టపటిష్ఠతో పాటు అలుగు తూము నిర్మాణాలను ఏర్పడిన గండులను మరమ్మత్తులను చేయించి రైతులను ఆదుకోవాలని ఎన్ఎస్‌పి డిఈ రాజరత్నంను కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కాబట్టి సమస్యలు ఏమైనప్పటికీ రైతులకు న్యాయం జరిగే విధంగా అధికారులు సహకరించాలని, ఆయకట్టు రైతులు హనుమంత్‌రెడ్డి, ఉబ్బన గోపాలస్వామి, మద్దిబోయిన వెంకటేశ్వరరావు, బొల్లం నాగరాజు, కళ్యాణపు గోపాలరావు, ప్రభాకర్‌రెడ్డి, వల్లపు శ్రీనివాసరావు, గ్రామస్థులు తదితరులు కోరారు.

# వెనుకబడిన వర్గాల అభివృద్దే ధ్యేయం

**కల్లూరు, జులై 11, ప్రభాతవార్త**

వెనుకబడిన వర్గాల అభివృద్దే ధ్యేయం అని దళిత సంక్షేమ సంఘం జేఏసి జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు అన్నారు. మంగళవారం కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల్లో ఇంకా వెనుకబడిన వారు అనేక మంది ఉన్నారని, వీరు ఇంకా గుడిసెల్లో, మారు మూల ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ లేకుండా అధ్వాన్న స్థితిలో ఉంటున్నారని, వర్షాకాల సమయంలో దోమల బారిన పడి అనారోగ్యాలకు గురవుతున్నారని,



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్ల కోసం అనేక హామీలు ఇస్తున్నారని, భూమి లేని దళితులకు 3 ఎకరాల భూమిని ఇస్తామని హామీ ఇచ్చి అమలుచేయలేదని, ఎస్సీ, ఎస్టీ, బిసి జేఏసి ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ జేఏసి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పాటుపడుతుందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో తాము నారపోగు దీప్తిని శాసనసభ్యురాలిగా వచ్చే ఎన్నికలలో పోటీ చేయించనున్నట్లు తెలిపారు. దీప్తిని నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొలికపోగు ధర్మరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంటే కేశవగౌడ్, దళిత సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొండూరు సుధాకర్ ఇంటింటి ప్రచారం

**తల్లాడ, జులై 11, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ నాయకలు కొండూరు సుధాకర్ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ



కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీనివాస్,



మారెళ్ళ మమత, గోవిందు నరసింహారావు, పిన్ని కృష్ణయ్య, దుగ్గిని గోపయ్య, నున్నా సాంబ, మారెళ్ళ చింటు, పిన్ని హరీష్, మీర్జా మైభు, పాషా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**తల్లాడ, జులై 11, ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన తల్లాడలో ఎంఈఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట చేసే కార్మికులకు కనీస వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం శ్రమ దోపిడి చేస్తుందన్నారు. సమస్యల పరిష్కారానికై కార్మికుల పక్షాన ఏఐటియూసి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తున్నామన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద భీమా రూ. 10 లక్షలు కల్పించాలని, వంట



గ్యాస్, కోడి గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు ఎస్‌కె. రహ్మంతుల్లా, వర్కర్ల యూనియన్ జిల్లా నాయకురాలు తాళ్ళూరి లక్ష్మి, కె. మాధవి, వెంకటమ్మ, పద్మ, శిరోమణి, వాణి, కనకమ్మ, నరసమ్మ పాల్గొన్నారు.

## జిపి కార్మికుల సమ్మెకు డాక్టర్ మట్టా సంఘీభావం

**తల్లాడ, జులై 11, ప్రభాతవార్త**

తమ న్యాయమైన సమస్యల సాధనకై నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సంఘీభావం తెలిపారు. మంగళవారం కార్మికులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, వినతి పత్రం సమర్పించి వంటా వార్పు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దుండేటి వీరారెడ్డి, వడ్డెల రామారావు, రావూరి రవికిషోర్, తాళ్ళ జోసఫ్, పొన్నం కృష్ణయ్య, ఐనాల రామలింగయ్య, షేక్ మస్తాన్, ఎం. చెన్నయ్య, డి. శ్రీను, చెన్నారావు గౌడ్, సంగసాని శ్రీహరి, దురిశెట్టి కృష్ణ, బొగ్గుల కృష్ణారెడ్డి, లాజర్, డి. వెంకటేశ్వర్లు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.




## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**పెనుబల్లి రూరల్, జూలై 11, ప్రభాతవార్త:**

టోకెన్ సమ్మెలో భాగంగా రెండవ రోజు సీఐటీయూ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీని మగళవారం నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతిప్రతాన్ని అందజేసి అంబేద్కర్‌ను వేడుకున్నారు. ఈ సంధ్బంగా యూనియన్ నాయకురాలు ధనలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన సభలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమల విఠల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులకు భోజనం పెట్టాలనే ఆలోచనతో మధ్యాహ్న భోజన కార్మికుల పథకాన్ని తీసుకొచ్చారు కానీ, వంటలు చేసే వారికి మాత్రం జీతాలు ఇవ్వాడం లేదని, ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, బడ్జెట్‌లో నిధులు తక్కువగా కేటాయించడం వల్ల మధ్యాహ్న భోజనం వండే కార్మికులు నానా అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు . కార్మికులను ప్రభుత్వం ఆదుకోలేదని, గతంలో రూ. 2 వేలు పెంచామని ప్రకటించి ఇప్పటి వరకు అమలు చేయలేదని, ఇప్పటి వరకు ఫెండింగ్‌లో ఉన్న బిల్లులను అందజేయడం లేదని, ఏరియల్స్ అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమా కుమారి, లక్ష్మీ, అలివేలు, ఎస్‌కె. ఖాసింబీ, సత్యవతి, కృష్ణమ్మ, కృష్ణవేణి, కాక స్వర్ణ, తేజావత్ దేవి, ధనమ్మ,పద్మావతి, మనోరమ, దుర్గ,చావాల నేలమ్మ, గడ్డం అన్నపూర్ణ, చావాల లక్ష్మీ, గడ్డం రాణి తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో మరో చౌకదుకాణం ప్రారంభం



**కల్లూరు, జులై 11, ప్రభాతవార్త**

కల్లూరు పట్టణంలో మహిళా మండలి ఆవరణలో డీలర్ ఉబ్బన షరిష్మా, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ చౌక దుకాణం-2ను మంగళవారం కల్లూరు మండల రైతు సమన్వయ సమితి డాక్టర్ లక్కినేని రఘు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణం పరిధిలోని ప్రతి ఒక్క లబ్దిదారడు సకాలంలో అందుబాటులో డీలర్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉబ్బన ప్రభాకర్‌రావు, కల్లూరు సొసైటి అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, జట్పి కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ వార్డు సభ్యులు అఫ్రోజ్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల భారీ ర్యాలీ



కామేపల్లి, జూలై 11 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కామేపల్లిలో గ్రామ పంచాయితీ కార్మికులు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. 6వ, రోజు సమ్మెలో భాగంగా బ్యానర్లు, ప్లకార్డులు చేతబూని పెద్దపెట్టున నినాదాలు చేస్తూ గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సీపీఎం జిల్లా నాయకులు దుగ్గికృష్ణ, ప్రజాపంధాసంయుక్త మండల కార్యదర్శి ఎన్వి రాకేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏళ్ళ తరబడి గ్రామ పంచాయితీ కార్మికులు చాలీచాలని జీతాలతో బ్రతుకులు ఈడుస్తున్నారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మా బ్రతుకులు మారుతాయని, మా జీతాలు పెరుగుతాయని, మాకు పర్మినెంట్ అవుతుందని, ఎన్నో ఆశలతో తెలంగాణ ఉద్యమంలో కోట్లాడినారని తెలిపారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా గ్రామ పంచాయితీ కార్మికుల బ్రతుకులు మారలేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మిక జేఏసీని పిలిచి చర్చలు జరిపి పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వాళ్ళకు జీతాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో సీఐటీయు మండల నాయకులు ఉపతల వెంకన్న, పంచాయతీ కార్మిక సంఘం నాయకులు మేకల మల్లిఖార్జున్‌రావు, నరాటి నాగేశ్వరావు, శీలపాక శేషయ్య, వర్ల ఈసాక్, మేకల రామారావు, జర్పల దశరథ్, వీరు, అజ్మీర రమేష్‌నాయక్, నవీన్, కన్నెబోయిన హనుమంతరావు, పెరుగు శ్రీను, భక్తియా, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పాషా, కిషన్, బద్యా, భరత్, హతిరాం, రామా, సురేష్, వంశీ పాల్గొన్నారు.

## ముమ్మరంగా డ్రై డే



కామేపల్లి, జూలై 11 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్లలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో మంగళవారం ముమ్మరంగా డ్రై డే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తొట్లలలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతను, వర్షకాలంలో సీజనల్ వ్యాధుల భారీన పడకుండా తీసుకోవల్సిన ముందు జాగ్రత్త చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి. రవికుమార్, సిసి ఇనపనూరి ప్రసాద్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెకు బిజెపి మద్ధతు

కొండమల్లేపల్లి, జులై 11 ప్రభాతవార్త

కొండమల్లేపల్లి గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న కార్మిక సమ్మెకు భారతీయ జనతాపార్టీ కొండమల్లేపల్లి మండల శాఖ మద్ధతు తెలిపింది. ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బొడిగె సాంబశివగౌడ్ మాట్లాడుతూ గ్రామంలో సఫాయి కార్మికులు అందరికంటే ముందుగా అయిదు గంటలకే లేచి గ్రామాన్ని శుభ్రపరుస్తున్న కార్మికులే...సమ్మె చేసేటువంటి పరిస్థితి వచ్చిందంటే దానికి కారణం ప్రభుత్వమేనని కార్మికుల అన్ని డిమాండ్లు నెరవేర్చాలని కార్మికుల కనీస వేతనం రూ.10వేలు కూడా ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట ప్రభుత్వం ఉన్నది. గొప్పలకు పోయి దశాబ్ధి ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని వృథా చేస్తున్న ఈరాష్ట్ర ప్రభుత్వానికి మాకార్మికులు కనపడట్లేదా అని ప్రశ్నించారు. ఈన్యాయమైన డిమాండ్లను తీర్చకపోతే పెద్దఎత్తున భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాక నగేష్, మాజీ మండల అధ్యక్షులు వరికుప్పల వెంకటయ్య, యువమోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు భూతరాజు భరత్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు జహీర్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గుద్దేటి యాదగిరి, యువమోర్చా మండల అధ్యక్షులు బోడ అంజి, బోడ కృష్ణ, భరత్, బావూజీ, అనిల్, సమీర్, చందు, యజ్ఞ నారాయణ, ప్రవీణ్, కోట్ల సతీష్, లక్ష్మణ్; సఫాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పోడుభూముల పట్టాలు కల్గిన రైతుల నుంచి రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ

కామేపల్లి, జూలై 11 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం మద్దులపల్లి రైతు వేదిక క్లష్టర్ పరిధిలోని 176 పోడు భూములకు సంబంధించిన రైతుల నుంచి రైతు బీమా దరఖాస్తులను స్వీకరించిన్నట్లు ఆ క్లష్టర్ వ్యవసాయ విస్తారణాధికారి బానోత్ జగదీష్ మంగళవారం తెలిపారు. అర్హత కల్గిన, ఇంకనూ మిగిలిపోయిన రైతులు కూడా బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



కామేపల్లి, జూలై 11 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లిలో రైతు వేదిక వద్ద మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య ఆధ్వర్యంలో మంగళ వారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమెరికాలో రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని కేవలం3 గంటలు ఇస్తే సరిపోతుందని చేసిన వ్యాఖ్యాలను నిరశిస్తూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రేవంత్‌రైతు వ్యతిరేఖ వ్యాఖ్యాలు చేయడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, తాటిపల్లి నరసింహారావు, అజ్మీర బన్సీ, ఏనూటి రామనర్సయ్య, జల్లి రాములు, మేదర శ్రీను, జాస్తిపల్లి ఉపసర్పంచ్ బత్తుల పుల్లయ్య, ముప్పాళ్ల రాము, కొండమీది రవి, ఆదూరి ప్రసాద్, దూదిపాల హనుమంతరావు పాల్గొన్నారు పండితాపురం, పొన్నెకల్లు గ్రామాల్లో కూడా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రేవంత్ వ్యాఖ్యాలను నిరశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, వడియాల కృష్ణారెడ్డి, ధనియాకుల మాధవరావు పాల్గొన్నారు.

## సంత సజావుగా జరిగేందుకు సహకరించాలి

కామేపల్లి, జూలై 11 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంతను బుధవారం యధాతధంగా నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి గుగులోత్ నెహ్రు మంగళవారం తెలిపారు. ఈ విషయంను అమ్మకం దారులు, కొనుగోలు దారులు గమనించాలని అన్నారు. సంత సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ బదిలీలను వెంటనే చేపట్టాలి

కామేపల్లి, జూలై 11 ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ బదిలీలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. హరిసింగ్ రాథోడ్ డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గిరిజన ప్రాథమిక పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు రాష్ట్రంలో నడుస్తున్నాయని వాటిలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు గత 6సంవత్సరాల నుండి బదిలీలు లేకపోవడంతో చాలా మంది ఉపాధ్యాయులు ప్రస్తుత పాఠశాలల్లో 8,10,12 సంవత్సరాల కంటే ఎక్కువ సర్వీస్ అయిపోవటం వలన బదిలీల కొరకు ఎదురు చూపులు చూస్తున్నారని తెలిపారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయడం లేదని, అర్హులైన వారికి పదోన్నతులు కూడా కల్పించడం లేదని విమర్శించారు. జీవో 317 ప్రభావం వలన దూరపు ప్రాంతాల్లో బదిలీలు అయిన, రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉన్న వారికి సింగిల్ ఉమెన్ స్పౌస్ ఉపాధ్యాయుల సమస్యలను ఇప్పటికీ పూర్తిగా పరిష్కారం చేయలేదని అన్నారు. 2013లో గిరిజన సంక్షేమ హాస్టళ్ళను ఆశ్రమ పాఠశాలలు మార్పు చేసిన్నప్పటి నుండి ఇప్పటివరకు రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించడం మరిచిపోయారని అన్నారు. వాటిలో రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమిస్తే అనేక మంది ఉపాధ్యాయులు ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పదోన్నతులకు అర్హులైన వారు. కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అనేక మంది ఉపాధ్యాయులు, పదోన్నతులు పొందకుండానే రిటైర్‌మెంట్ అవ్వాల్సి వస్తుందని, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు తగ్గట్టు ఉపాధ్యాయులు లేకపోవటం వలన గిరిజన విద్యార్థులకు గుణాత్మక విద్యను అభ్యసించ లేకపోతున్నారని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో కంప్యూటర్స్ సరఫరా చేశారని కానీ కంప్యూటర్ (ఆపరేటర్), టీచర్‌లను విద్యా సంవత్సరం పూర్తిగా బోధన చేయకపోవడం వల్ల గిరిజన విద్యార్థులకు కంప్యూటర్ విద్యలో వెనుకబడిపోతున్నారని వాపోయారు.




## నెలాఖరులోగా హాస్పిటల్‌లో అన్ని ఖాళీలను భర్తీ చేస్తాం

నేలకొండపల్లి, జూలై 11 ప్రభాతవార్త:



ఈ నెలాఖరు లోగా నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టులను అన్నింటిని భర్తీ చేస్తామని డిసిహెచ్ఎస్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు వెల్లడించారు. నిభందనలకు విరుద్దంగా ఆర్ఎంపి వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రయివేట్ హస్పిటల్స్ పై తగిన చర్యలు చేపడతామని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆయన సందర్శించారు. విలేకరులతో డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ త్వరలో ఇక్కడి సిహెచ్‌సి నందు పోస్టుమార్టం సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హస్పిటల్‌లో రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్ పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని సందర్శించిన డిఎంఅండ్‌హెచ్‌వో

నేలకొండపల్లి, జూలై 11 ప్రభాతవార్త:



నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి)ని మంగళవారం డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ మాలతి సందర్శించారు. హస్పిటల్‌లో రోగుల సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. హస్పిటల్ ఆవరణను అంతా ఆమె పరిశీలించారు. హస్పిటల్ సిబ్బందికి ఆమె పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మెకు తెలుగుదేశం నేతల సంఘీభావం



నేలకొండపల్లి, జూలై 11 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సమ్మె మంగళవారం ఆరవ రోజుకు చేరింది. సమ్మె శిభిరం నుంచి గ్రామ కార్మికులు ర్యాలీగా వెళ్ళి ఎంపిడివో కే.జమలారెడ్డికి వినతిపత్రం అందచేసారు. ఆతర్వాత మండల పరిషత్ కార్యాలయం నుంచి పిఎస్సార్ సెంటర్ వరకు వారు ర్యాలీగా తిరిగి వచ్చి సెంటర్ నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటంకు పూలమాల వేసి వినతిపత్రంను అందచేసారు. సమ్మె శిభిరాన్నిమండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, ప్రధాన కార్యదర్శి నల్లమాసు మల్లయ్య, వంకాయల పాటి పద్మ, అక్కినేని నాగేశ్వరరావు, వంగవీటి కిశోర్, పావులూరి వెంకటేశ్వరరావులు సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. ఈ నిరవధిక సమ్మె శిభిరంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు ఎస్‌కే. రహమతుల్లా, మండల కమిటీ అధ్యక్షుడు లక్కం రామారావు, ఉపాధ్యక్షులు ములుగు వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టపింజర బాబు, ప్రధాన కార్యదర్శి జార్జి, కోశాధికారి వాసిపల్లి అనిత, ప్రఛార కార్యదర్శి ఎస్‌కే. మస్తాన్, సభ్యులు వంగూరి నాగరాజు, సుధాకర్, వీరబాబు, ఉస్మాన్, గురుస్వామి, మామిడి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల శ్రీను, నెమలి ఉదయమ్మ, అనూషా, కారుమంచి శైలజ, పగిడికత్తుల జానమ్మ, పుల్లయ్య, సైదులు, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

# రూ.5.30 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి

**-ఎస్‌డీఎఫ్ రూ.3.20 కోట్లు,**

**సుడా రూ.కోటితో పనులు**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం నగరంలో ఎస్‌డీఎఫ్, సుడా నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా సుడా నిధుల రూ.కోటి, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.3.20కోట్లు మొత్తం రూ.5.30 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 14వ డివిజన్, మధుర నగర్ అండ్ గొల్లగూడెం ఎస్‌డిఎఫ్ నిధులు రూ.కోటితో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మధురా నగరల్ సుడా నిధులు రూ.20లోలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైయిన్లను ప్రారంభోత్సవం చేశారు. 20వ డివిజన్, కృష్ణనగర్‌లో సుడా నిధులు రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేశారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ.కోటితో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 21వ డివిజన్ పార్శిబంధంలో సుడా నిధులు రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేశారు. అబ్దుల్ కలాం నగర్‌లో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.1.20 కోట్లతో నిర్మించనున్న సీసీ డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 40వ డివిజన్ శుక్రవారిపేటలో సుడా నిధులు రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రెయిన్ల ప్రారంభోత్సవం చేశారు. 33వ డివిజన్, పంపింగ్ వెల్ సెంటర్‌లో రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రెయిన్ల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి డివిజన్‌లో ప్రజలకు అన్ని మౌళిక వసతులు కల్పిస్తూన్నామని, కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎస్‌డీఎఫ్ నిధుల నుండి మంజూరు చేసిన రూ.50కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో మొత్తం 32 కిలోమీటర్ల మేర సీసీ కాల్వలు నిర్మిస్తున్నామని వివరించారు. మంత్రి అయిన నాటి నుండి ఖమ్మం నగరానికే అన్ని రకాల నిధులు రూ.2వేల కోట్లు తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్‌సురభి, కార్పొరేటర్లు కూరాకుల వలరాజ్, ప్రశాంత లక్ష్మి, ఆళ్ళ నిరీషా రెడ్డి, తోట ఉమా రాణి, మడురి ప్రసాద్, మున్సిపల్ ఏంఈ కృష్ణలాల్, డిఈ ధరణి, నవ్య జ్యోతి, స్వరూప రాణి, పగడాల నాగరాజు, జస్వంత్ తోట వీరభద్రం, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అన్ని ఏరియాల పర్సనల్ అధికారులతో జీఎం పర్సనల్ సమీక్ష

కొత్తగూడెం, జూలై 11 – ప్రభాతవార్త:
అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో జీఎం పర్సనల్ ఐఆర్ అండ్ పీఎం హనుమంతరావు సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్షించారు. 11వ వేజ్‌బోర్డు కింద సవరించిన పే స్కేల్‌ల అమలు జూన్ నెల వేతనాల నుంచి చెల్లించడంలో కృషి చేసిన సంక్షేమ అధికారులు, పర్సనల్, ఈఆర్‌పీ, ఐటీ డిపార్ట్‌మెంట్ అధికారులను అభినందించారు. ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను కోర్టు కేసులకు సంబంధించిన అంశాలను చర్చించారు. ఈ సమీక్షలో జీఎం పర్సనల్ కే.బసవయ్య, ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, ఎస్‌వోటు డైరెక్టర్ (పా) మురళీధర్‌రావు, డీజీఎం పర్సనల్ పీఎం వింగ్ అజయ్‌కుమార్, పర్సనల్ మేనేజర్ ఎన్ వరప్రసాదరావు, డీవైపీఎంలు తిరుపతి, సీనియర్ పీవోలు సత్యనారాయణ, ప్రవీణ్, అన్ని ఏరియాల పర్సనల్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి వరదల్లో ప్రాణహాని లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-గోదావరి వరదల్లో ప్రాణహాని లేకుండా అధికారులందూ అప్రమత్తంగా ఉండాలి**

**-ముంపు గ్రామాల ప్రజలకు ముందస్తు అవగాహన చర్యలు చేపట్టాలి**

**-గోదావరి వద్ద గజ ఈతగాళ్ళను, నాటు పడవలను, బోట్లను సిద్ధంగా ఉంచాలి**

**-రానున్న ఐదు నెలలకు సరిపోను నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలి**

**-70 అడుగుల వరకు వరద వచ్చినా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి**

**-ఇసుక బస్తాలను అందుబాటులో ఉంచాలి**

**-రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలి**

**-పునరావాస కేంద్రాల్లో మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర మౌళిక సదుపాయాల ఏర్పాట్లు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ అనుదీప్**

భద్రాచలం ప్రభాతవార్త:
గోదావరి వరదలు వల్ల ఒక్క ప్రాణానికి హాని లేకుండా జీరో లైఫ్ లాస్‌గా ప్రతి ఒక్కరూ సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మంగళవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో గోదావరి వరదలు ముందస్తు చర్యలపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరదలు వల్ల ప్రమాదాలు జరుగకుండా చేపట్టాల్సిన చర్యలపై ఆయా శాఖల అధికారులు తఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద తీవ్రతను బట్టి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ముందస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ముంపుకు గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని చెప్పారు. సమావేశంలో కేటాయించిన విధులపై దిశానిర్దేశం చేసిన విధంగా అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న ఐదు నెలలకు సరిపోను నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని, జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరద ముంపు చర్యలు పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. 70 అడుగుల వరకు వరద వచ్చినా విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయు విధంగా ఏర్పాటు చేశామని, ఏదేనీ అత్యవసర పరిస్థితుల్లో అంతరాయం ఏర్పడితే ఇతర ఫీడర్ల ద్వారా సరఫరా చేయు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత సంవత్సరం 24 గంటల్లో విద్యుత్ సరఫరా చేశారని, అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం సేవలు అందించాలని సూచించారు. పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాల్లో పరిశీలన చేయాలని చెపాపరు. ముంపుకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. విస్తాకాంప్లెక్సు వద్ద మురుగునీరు తోడేందుకు 500 హార్స్ పవర్స్ కలిగిన మోటార్లు సిద్ధంగా ఉన్నాయని, అదనంగా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. వర్షాలు వల్ల చెరువులు రక్షణకు ముందస్తుగానే పరిశీలన చేయాలని, ఇసుక బస్తాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. పర్యవేక్షణకు అదనపు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని చెపాపరు. మనుబోతుల చెరువ, ముంపు మండలాల అధికారులు గోదావరి ఏ స్థాయికి వస్తే ఏఏ గ్రామాలు ముంపుకు గురవుతాయో టోఫోగ్రఫి, ఇరిగేషన్ అధికారుల కాంటూర్ నివేదికలు ప్రకారం ప్రజలను తరలించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రజలకు వేచి చూసే దోరణి ఉంటుందని, జాప్యం చేయక తరలించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రజలకు వేచి చూసే దోరణి ఉంటుందని, జాప్యం చేయక తరలించేందుకు పోలీస్ సహాకారం తీసుకోవాలని చెప్పారు. ముంపు మండలాల్లో గర్భిణీలను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలని చెప్పారు. అన్ని ఆసుపత్రుల్లో అత్యవసర మందులు, అంబులెన్స్‌లు, ఆర్‌బిఎస్‌కే వాహనాలు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పడిపోయిన చెట్లు తొలగించేందుకు ట్రాక్టర్లు, జెసిబిలు, కటింగ్ పరికరాలు అందుబాటులో ఉంచాలని రహదారుల అధికారులకు సూచించారు. వరదకు, ముందు తరువాత చేపట్టాల్సిన చర్యలపై వ్యవసాయ, ఉద్యాన అధికారులు సిద్ధంగా ఉండాలని చెప్పారు. మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో మంచినీరు సరఫరా చేసేందుకు ట్రాక్టర్లు సిద్ధంగా ఉంచాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేయు విదంగా కంట్రోల్ రూము ఏర్పాటుతో పాటు మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని చెప్పారు. వరదలతో వాగులు, వంకలు పొంగి పొర్లే రోజుల్లో ప్రజలు రవాణా చేయకుండా నియంత్రణ చేసేందుకు బారికేడింగ్ చేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలతో పాటు పశువులు కూడా ప్రమాదానికకి గురయ్యే అవకాశాలున్నాయని, కాబట్టి ముందస్తుగానే సమాచారం ప్రజలకు చేరవేసి రక్షణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సింగరేణి, కేటపిఎస్, ఐటిసి, నవభారత్ తదితర సంస్థల రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఓకు సూచించారు. ముంపు గ్రామాల్లో తీసుకోవాలని పశు సంవర్ధక అధికారులు ఆదేశించారు. నీటి నిల్వలు లేకుండా డ్రెయిన్లు పరిశుభ్ర పరచడం, డ్రెయిన్ల నిర్మానాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. వరదనీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు డ్రెయిన్లను పరిశుభ్రం చేయాలని చెప్పారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చాలా కీలకమని చెప్పారు. గోదావరి ఘాట్ వద్ద మురుగు తొలగించేందుకు జెట్టింగ్ యంత్రాలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు అదనపు సిబ్బంది, యంత్రాలతో పాటు బ్లీచింగ్, సోడియం హైపోక్లోరైడ్, ఫాంగింగ్ ద్రావణ నిల్వలు అందుబాటులో ఉంచాలని డీపీవోకు సూచిం చారు. మండల స్థాయిలో సమావేశం నిర్వహించి వరదల పట్ల పాటించాల్సిన జాగ్రత్తలు, వరదల సమయంలో యంత్రాంగానికి సహకరించాలనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తహసిల్దార్లను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర మౌళిక సదుపాయాల ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పెట్రోల్, డీజిల్ నిల్వలు అందు బాటులో ఉంచాలని, తహసిల్దార్ జారీ చేసిన కూపన్లు ప్రకారం వినియోగించు విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరద సంరక్షణ చర్యల్లో ముందస్తు సన్నద్ధత అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ పరితోష్ పంకజ్, భద్రాచలం ఆర్డీవో రత్నకళ్యాణి, అన్ని శాఖల జిల్లా అదికారులు తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా
ఖమ్మం సిటీ బ్యూరో, క్రైం, కలెక్టరేట్, వైద్య విభాగం, అగ్రికల్చర్, కల్చరల్, రఘునాధపాలెం, కొణిజర్ల
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం రీజినల్ మేనేజర్ సెల్: 8008003364
ఇ.వెంకటనర్సయ్య చీఫ్ బ్యూరో సెల్: 90591 02555